www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 5 మే 2024 8 పేజీలు

తూర్పుగోదావరి కాకినాడ కోనసీమ

పోస్టల్ బ్యాలెట్ ప్రారంభం

ప్రజాశక్తి - కాకినాడ, పిఠాపురం, పెద్దాపురం

కాకినాడ జిల్లాలోని వేర్వేరు ప్రాంతాల్లో ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను శనివారం ప్రారంభించారు. స్థానిక పిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ ప్రక్రియ ప్రారంభమైంది. సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జె.వెంకటరావు ఇతర ఎన్నికల అధికారులు ఓటింగ్ విధానాన్ని, అక్కడ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల వరకూ ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశారు. తొలి రోజైన శనివారం పిఒ, ఎపిఒలు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ నెల ఏడో తేదీ వరకు ఓటు హక్కు ప్రక్రియ కొనసాగుతుంది.

పిఠాపురంలో తొలి రోజు 443 మంది

పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని పోస్టల్ బ్యాలెట్ తొలి రోజు 443 మంది వినియోగించుకున్నారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జెసి ఎస్.రామసుందర్ రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక బిఎంఆర్ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ ప్రక్రియను ఆయన పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ మొత్తం ఓట్లు 2057 ఉన్నాయని, వాటిలో పోలింగ్ సిబ్బంది 1,726, పోలీసులు 222 అత్యవసర సేవల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు 109 మంది ఉన్నారన్నారు. తొలి రోజు 443 మంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నారని, ఆది, సోమవారం రెండు రోజులూ పోస్టల్ బ్యాలెట్‌కు అవకాశం ఉందని తెలిపారు.

పెద్దాపురం నియోజకవర్గానికి సంబంధించి పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్ శనివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. స్థానిక లూథరన్ హైస్కూల్‌లో ఆర్ఒ జె.సీతా రామారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను, పెద్దాపురం పట్టణంలో నిర్వహించిన హోమ్ ఓటింగ్ ప్రక్రియను కలెక్టర్ జె.నివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 4, 5 తేదీల్లో నిర్వహించే పిఒ, ఎపిఒల ఓటింగ్ ప్రక్రియకు ఎటువంటి ఇబ్బందులు ఏర్పడకుండా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఇతర సిబ్బంది 6వ తేదీలోగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించామన్నారు. తొలుత పట్టణ పరిధిలోని గోలి వారి వీధిలో 103 సంవత్సరాల శతాధిక వృద్ధురాలు గోలి మంగాయమ్మ హోమ్ ఓటింగ్‌లో తన ఓటు హక్కు వినియోగించుకోగా కలెక్టర్ అభినందించారు. అనంతరం ఆయన మహారాణి కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించారు. కాకినాడ రూరల్ నియోజకవర్గానికి సంబంధించి రాయుడుపాలెం ఎపిఎస్‌పి జడ్‌పి ఉన్నత పాఠశాలలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కోసం ఏర్పాటు చేసిన సెంటర్‌ను జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్ పరిశీలించారు. అనంతరం అచ్చంపేట ఆదికవి నన్నయ యూనివర్సిటీ పిజి క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన కాకినాడ రూరల్ నియోజకవర్గం ఇవిఎం, వివిప్యాట్స్ కమిషనింగ్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నేటి నుంచి 8వ తేదీ వరకు 5 రోజుల పాటు ఎన్నికల ప్రక్రియలో విధులు నిర్వర్తిస్తున్న పోలింగ్ సిబ్బందికి ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రత్యేకంగా ఫెసిలిటేషన్ కేంద్రాల ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో మొత్తం 18,715 మంది ఉద్యోగులు తమ ఓటు హక్కును నియోగించుకోనున్నారని కలెక్టర్ తెలిపారు. ఉద్యోగుల పోలింగ్ కేంద్రాలను దృష్టిలో ఉంచుకుని ఓటరు జాబితాను సక్రమంగా పరిశీలించి, ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశామన్నారు. ఫెసిలిటేషన్ సెంటర్ల వద్ద ఎటువంటి రద్దీ లేకుండా ప్రణాళిక ప్రకారం 8వ తేదీ వరకు 2లో..

కాకినాడ రూరల్‌లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ విధానాన్ని పర్యవేక్షిస్తున్న కలెక్టర్

కాకినాడ సభలో మాట్లాడుతున్న టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు

రాష్ట్రంలో దొంగలు పడ్డారు

టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

రాష్ట్రంలో దొంగలు పడ్డారని, కాకినాడలో బందిపోటు దొంగ ఉన్నాడని టిడిపి అధినేత చంద్రబాబు అన్నారు. శనివారం రాత్రి ఆయన కాకినాడలో నిర్వహించిన రోడ్డు షోలో పాల్గొన్నారు. అనంతరం కాకినాడ సిటీ ఎంఎల్‌ఎ అభ్యర్థి వనమాడి కొండబాబు అధ్యక్షతన సంత చెరువు సెంటర్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన ప్రశాంత కాకినాడ నగరాన్ని భూ కబ్జాలకు, అరాచకాలకు, రౌడీయిజానికి, గుండాయిజానికి, క్రికెట్ బెట్టింగ్‌లకు, పేకాట క్లబ్బుల నిర్వహణకు నిలయంగా మార్చేశారని దుయ్యబట్టారు. స్థానిక ఎంఎల్‌ఎ తండ్రి సివిల్ సప్లై కార్పొరేషన్‌కు, అతని తమ్ముడు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా పని చేస్తూ భారీ ఎత్తున బియ్యం అక్రమ రవాణా సాగిస్తున్నారని ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డిని ఉద్దేశిస్తూ చంద్రబాబు తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. టిడిఆర్ బాండ్ల పేరుతో పెద్ద కుంభకోణం చేస్తున్నారన్నారు. జయలక్ష్మి కో ఆపరేటివ్ బాధితులుగా ఉన్న 26 వేల మంది ఖాతాదారులను రోడ్డున పడేశారన్నారు. ఒఎన్‌జిసి డబ్బులను కొట్టేశారన్నారు. రూ.100 కోట్ల విలువైన భూదాన భూములను కబ్జా చేశారని ఆరోపించారు. ఆయన అవినీతి సామ్రాజ్యం జిల్లా మొత్తం వ్యాపించిందని విమర్శించారు. పెద్దాపురం, జగ్గంపేట, అనపర్తి ప్రాంతాల్లో గ్రావెల్ తవ్వకాలకు పాల్పడుతున్నారన్నారు. రామేశ్వరం మెట్టను పూర్తిగా నాశనం చేశారన్నారు. కాకినాడ పోర్టును బంగారం గనిగా మార్చి అక్రమాలకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే పై విరుచుకుపడ్డారు.

ప్రశాంతతకు మారుపేరు అయిన తూర్పు గోదావరిలో రౌడీయిజం భారీగా పెరిగిపోయిందన్నారు. పవిత్రమైన గోదావరి సాక్షిగా ఈ జిల్లాను నాశనం చేస్తుంటే వదిలి పెట్టనని చంద్రబాబు హెచ్చరించారు. జగన్ పాలన వల్ల రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి 2లో..

కార్టూ'నిజం'



శిరోముండనం తీర్పుపై తక్షణం అప్పీల్ చేయాలి

ప్రజాశక్తి-అమలాపురం

శిరోముండనం కేసులో తీర్పుపై ప్రభుత్వం వెంటనే అప్పీల్ చేయాలని విదసం ఐక్య వేదిక రాష్ట్ర సమన్వయకర్త డాక్టర్ బూసి వెంకటరావు డిమాండ్ చేశారు. శిరోముండనం బాధితులతో కలిసి శనివారం అంబేడ్కర్ కోనసీమ జిల్లా కలెక్టరేట్‌లో డిఆర్ఒ వెంకటేశ్వర్లును కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం కలెక్టరేట్ వద్ద వెంకటరావు మీడియాతో మాట్లాడుతూ ముద్దాయిలకు ట్రయల్ కోర్టు విధించిన శిక్ష నేర తీవ్రతకు సరితూగేలా లేదని, పైగా నేరస్తులే శిక్షను రద్దు చేయాలని హైకోర్టును ఆశ్రయించడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వమే నేరస్తులకు కొమ్ముకాస్తే సామాన్యులకు దిక్కెవరు అని ప్రశ్నించారు. శిరోముండనం కేసులో జైలు శిక్ష పడిన తోట త్రిమూర్తులుకు ఎంఎల్‌ఎ సీటిచ్చి వైసిపి తన నైజాన్ని చాటుకుందన్నారు. ప్రభుత్వ సహకారంతోనే త్రిమూర్తులు హైకోర్టులో అప్పీల్‌కు వెళ్లారన్నారు. అధికార యంత్రాంగం ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీకి పాల్పడితే చట్ట ప్రకారం తీవ్రంగా పరిగణిస్తుందని, ఎంఎల్‌ఎ హోదాలోనే తోట త్రిమూర్తులు అట్రాసిటీ నేరానికి పాల్పడడంతో మరింత తీవ్రంగా శిక్షలు ఉండాలన్నారు. కానీ ట్రైల్ కోర్టు కేవలం 18 నెలలు సాధారణ శిక్ష విధించినందున ట్రైల్ కోర్టు తీర్పుపై ప్రభుత్వం అప్పీల్‌కు వెళ్లాలని డిమాండ్ చేసారు. ఈ మేరకు అమలాపురంలో జిల్లా కలెక్టర్, ఎస్‌పిలకు వినతిపత్రం అందజేసి నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో విదసం ఐక్య వేదిక సహాయ కన్వీనర్ బళ్ల కుమార్, కె.రాము, వి.రామకృష్ణ, బాధితులు కె.చినరాజు, సిహెచ్.పట్టాభి రామయ్య, హెచ్‌ఆర్‌ఎఫ్ నాయకులు రాజేష్, ఇక్బాల్, పిడిఎస్‌యు నుంచి రేవు తిరుపతి రావు, జె.సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న విదసం నాయకులు కార్యకర్తలు

సర్పంచ్ భర్త సురేష్‌తో మాట్లాడుతున్న ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు

తాగునీటి కోసం ట్యాంక్ ఎక్కి నిరసన

ప్రజాశక్తి-మామిడికుదురు

గోగననమఠంలో పది రోజుల నుంచి తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని సర్పంచ్ అల్లు విజయలక్ష్మి భర్త సురేష్ బాబు శనివారం తాగునీటి ట్యాంక్‌పైకి ఎక్కి నిరసన తెలిపారు. తాగునీటి సమస్య తీవ్రతను అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోలేదని అధికారుల తీరును నిరశిస్తూ సర్పంచ్ భర్త నిరసన తెలిపారు. వాటర్ ట్యాంక్ పైనుంచి సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. సమస్య పరిష్కారానికి స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు అక్కడికి వచ్చి ట్యాంకుపైకెక్కి సురేష్ బాబుతో చర్చించారు. సమస్య పరిష్కారానికి హామీ ఇవ్వడంతో ఆయన నిరసన విరమించారు.

20వ వార్డులో 'దాట్ల' ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

నగర పంచాయతీ పరిధిలోని 20వ వార్డులో పార్టీ పట్టణ అధ్యక్షుడు దొమ్మేటి రమణ కుమార్ ఆధ్వర్యం లో శనివారం కూటమి బలపరిచిన ముమ్మిడి వరం నియోజకవర్గ టిడిపిఎ ఎంఎల్ఎ అభ్యర్థి దాట్ల సుబ్బరాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గుత్తుల సాయి, గొలకోటి దొరబాబు, చెల్లి అశోక్, అర్ధాని శ్రీనివాస రావు, ములపర్తి బాలకష్ణ, పిల్లి నాగరాజు, గుద్దటి జమ్మి మిమ్మితి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

వైసిపి అభ్యర్థి పొన్నాడ ప్రచారం

కాట్రేనికోన: తీర ప్రాంత మత్స్యకార గ్రామాలైన పల్లం, నీలరేవు, గచ్చకాయల పోర, రాజానగరం, వేట్లపాలెం తదితర గ్రామాలలో వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి పొన్నాడ వెంకట సతీష్ కుమార్ శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి పాలెపు లక్ష్మీ ధర్మారావు, సర్పంచులు మల్లాడి వీర బాబ్జి, ఓలేటి వెంకటలక్ష్మి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విప్పర్తి సతీమణి, కోడలు ఇంటింటా ప్రచారం

మామిడికుదురు: పి.గన్నవరం నియోజకవర్గ వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావుకు మద్దతుగా ఆయన సతీమణి అంజలి, కోడలు జమీమా రోజ్ శనివారం పెదపట్నం లంకలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. వారి వెంట నగరం మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కొమ్మల సత్యామణి మరియు కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

జగ్గిరెడ్డి ఎన్నికల ప్రచారం

ఆత్రేయపురం సార్వత్రిక ఎన్నికల పురస్కరించుకుని నియోజకవర్గ వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి శనివారం మండలంలోని మెర్లపాలెం, వాడపల్లి, లొల్ల గ్రామాలలో జోరుగా ప్రచారం నిర్వహించారు.

తీర గ్రామాల్లో 'గిడ్డి' ఎన్నికల ప్రచారం

అంబాజీపేట కూటమి బలపరిచిన పి.గన్నవరం నియోజకవర్గ జనసేన పార్టీ అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ శనివారం నందంపూడి, తొండవరం, వాకలగరువు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. మంచినీటి సమస్య తీవ్రంగా ఉన్న ఈ మూడు గ్రామాలలో ఇరిగేషన్ సదుపాయం కల్పించేందుకు కృషి చేస్తారనన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లు మద్దింశెట్టి దొరబాబు, పేరాబత్తుల రామలింగరాజు, వాకపల్లి దొరబాబు, నామన రాంబాబు, డొక్కా నాథ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

5,6,7 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్

ప్రజాశక్తి-అమలాపురం

ఈనెల 13న నిర్వహించనున్న పోలింగ్ విధులలో పాల్గొనే సిబ్బందికి ఈనెల 5 ,6 ,7 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం సద్వినియోగం చేసుకోవా లని జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రామచంద్ర పురం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి విఎస్ఎం డిగ్రీ కళాశాల రామచంద్రపురం నందు, ముమ్మిడివరం అసెంబ్లీ నియోజ కవర్గానికి సంబంధించి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ముమ్మిడివరం నందు, అమలా పురం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి జెడ్‌పి బాలుర ఉన్నత పాఠశాల అమలాపురం నందు, పి.గన్నవరం అసెంబ్లీ నియోజ కవర్గానికి సంబంధించి జెడ్‌పి ఉన్నత పాఠశాల పి .గన్నవరం నందు, కొత్తపేట అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి చింతం అమ్మానమ్మ జెడ్‌పి ఉన్నత పాఠశాల కొత్తపేట నందు,మండపేట అసెంబ్లీ నియోజకవర్గానికి సంబం ధించి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మారేడుబాక నందు, రాజోలు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి రోటరీ క్లబ్ రాజోలు నందు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నేడే పోస్టల్ బ్యాలెట్ ఎన్నిక

ముమ్మిడివరం సార్వత్రిక ఎన్నికల్లో అత్యవసర విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఈ నెల 5న పోస్టల్ బ్యాలెట్ ఎన్నికలు ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ముమ్మిడివరం నియోజకవర్గ అసెంబ్లీ(నెం.43) రిటర్నింగ్ అధికారి వి.మదన్ మోహన్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

పోస్టల్ బ్యాలెట్ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహిస్తామన్నారు. మొదటి రోజు పిఒ, ఎపిఒలకు, 5వ తేదీన ఒపిఒలకు, 6న ఒపిఒ, పోలీస్, ఆర్‌టిసి, విద్యుత్ ఇతర శాఖల సిబ్బందికి కేటాయించామన్నారు. 7, 8 తేదీల్లో ఇతర జిల్లాల్లో ఓటు హక్కు ఉండి కాకినాడ జిల్లాలో పని చేస్తున్న ఉద్యోగుల నిమిత్తం జిల్లా స్థాయిలో స్థానిక పిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలో ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పోస్టల్ బ్యాలెట్‌కు అనుసంధానంగా జిల్లా హోమ్ ఓటింగ్ ప్రక్రియ కూడా ప్రారంభమైందని తెలిపారు. జిల్లాలో మొత్తం 621 మంది హోమ్ ఓటింగ్ విధానం ద్వారా ఓటు హక్కును వినియోగించుకోనున్నారని ఆయన తెలిపారు. ఈ పరిశీలనలో కాకినాడ రూరల్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఇట్ల కిషోర్, జిల్లా పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి, జిల్లా ఉపాధి శిక్షణ అధికారి జి.శ్రీనివాసరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో దొంగలు పడ్డారు

(మొదటి పేజీ తరువాయి)

వెళ్ళిపోయిందన్నారు. 900 కి.మీ సుదీర్ఘ సాగర తీర ప్రాంతం ఉన్నా ఆశించిన అభివృద్ధి జరగలేద న్నారు. అం దరూ కలిసి పోరాడి రాష్ట్రాన్ని కాపాడు కోవాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం త్యాగాలు చేస్తూ కూట మిని ఏర్పాటు చేశామన్నారు. లక్షల కోట్ల అప్పులు ఉన్న అన్ని వ్యవస్థలను పూర్తిగా నాశనం చేశారని దుయ్య బట్టారు. పోలీసు వ్యవస్థని భ్రష్ట పట్టించా రన్నారు. రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కాకి నాడలో ఐటి టవర్ నిర్మాణం చేపడతా మన్నారు. అన్నదాతలను ఆదుకుని రాజుగా చేస్తామన్నారు. గోదావరి ఇసు కను అక్రమంగా అమ్ముకుంటున్నార న్నారు. ట్రాక్టర్ ఇసుక రూ.5 వేలకు పెరి గిందన్నారు. భవన నిర్మాణ కార్మికులను తిండి లేకుండా చేశారన్నారు. ఈ సభలో ఎంపీ అభ్యర్థి ఉదయ్ శ్రీనివాస్, అసెంబ్లీ అభ్యర్థి పంతం నానాజీ తదితరులు పాల్గొన్నారు.

బాల బాలాజీ స్వామి ఆదాయం రూ.2.61లక్షలు

ప్రజాశక్తి-మామిడికుదురు

అప్పనపల్లి దేవస్థానంలో బాలబాలజీ స్వామికి శనివారం లడ్డు ప్రసాదం విక్రయం, దర్శనము టిక్కెట్లు విక్రయంద్వారా రూ.2,00,345 మరియు నిత్యాన్నదాన ట్రస్ట్ నకు రూ.61,421 మొత్తం రూ.2,61,766 ఆదాయం వచ్చిందని ఆలయ సహాయ కమిషనర్ గ్రంధి మాధవి తెలిపారు .

యాత్రికులతో కిక్కిరిసిన వెంకన్న ఆలయం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం శనివారం యాత్రికులతో కిక్కిరిసింది. తెలుగు రాష్ట్రాలు ఉండే కాకుండా ఇతర రాష్ట్రాలల కూడా అధిక సంఖ్యలో యాత్రికులు రావడంతో ఆలయ ప్రాంగణమంతా యాత్రికులతో నిండిపోయింది. యాత్రికులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు టెంట్లు ఏర్పాటు చేశారు.

31 మంది వాలంటీర్ల రాజీనామా

ప్రజాశక్తి-మామిడికుదురు

మండలంలో మొగలికుదురు లూటుకుర్రు లకు చెందిన 31 మంది వాలంటీర్లు శనివారం రాజీనామా చేశారు. మొగలికుదురులో 21 మంది, లూటుకుర్రు లో 11 మంది వాలంటీర్లు తమ రాజీనామా పత్రాలను ఆయా పం చాయతీ కార్యదర్శిలకు అందజేశారు. సిఎం జగన్ విజయం కోసం తామంతా ప్రచారం చేస్తామని వాలంటీర్ల తెలిపారు.

విద్యార్థుల ఎంపికపై హర్షం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

గుజరాత్‌లో నిర్వ హించనున్న జాతీయస్థాయి ప్రేరణ నైపుణ్య శిక్షణకు జిల్లాకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారని సమగ్ర శిక్ష అకడమిక్ మానిటరింగ్ అధికారి పి.రాంబాబు శనివారం తెలిపారు. విద్యార్థుల ఎంపికపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

టిడిపిలో పలువురి చేరిక

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మండలం లోని వడ్లమూరు గ్రామానికి చెందిన పలువురు ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు సమక్షంలో శనివారం టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కోశెట్టి వీర నాగేంద్ర, సొంగ అజయ్ కిశోర్, తట్ల టెండల్కర్, తట్ల గుణ సూర్య నాగేంద్రకుమార్, కళిదాసు సంధీప్, సరాగుల బుజ్జిబాబు తదితరులకు ఎంఎల్ఎ వేగుళ్ల ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. **ఆత్రేయపురం** మండలంలోని వాడపల్లి గ్రామం నుంచి శనివారం ఏపుగంటి రాంబాబు, పెద్దకాపుల ఆధ్వర్యంలో పలువురు టిడిపిలో చేరారు. వీరిని కూటమి బలపరిచిన కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి బండారు సత్యానం దరావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ఆకర్షితులైన ప్రజలు టిడిపిలో చేరుతున్నారన్నారు.

మహారాజశ్రీ రాజమండ్రి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. 31/24

Between:
Ventrapati Ananda Kumar
...Plaintiff
AND

To:
1. Akula Sowjanya, W/o. Srinivasa Rao, D.No. 4-295, Near AIMG, Venkateswara Nagar, Rajavolu.
2. Akula Srinivasa Rao, S/o. Satyanarayana, -do-, -do-.
...Defendants 1 & 2

పై నెంబరు దావాలో ప్రతివాద్లు అయిన మీకు దావా సమన్లు అమలు జరుపుటకు గాను **10-5-2024వ తేదీకి వాయిదా అయివున్నది.** అందు విషయమై మీకు ఏమయిన ఆక్షేపణలు ఉన్నచో వాయిదా రోజున **ఉదయం 10.30 గం॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి తెలియ పర్చుకోవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

(By Order of Court)

మద్దూరి శివ సుబ్బారావు
మద్దూరి శివరామ శశిభూషణ్
రాజమండ్రి అడ్వకేట్స్
01-5-2024 రాజమహేంద్రవరం

పోలింగ్ నిర్వహణపై అవగాహన

ప్రజాశక్తి-అమలాపురం

సాధారణ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ నిర్వహణపై ప్రిసైడింగ్ అధికారులకు సంపూర్ణ అవగాహన ఉండాలని స్థానిక డివిజనల్ రెవిన్యూ అధికారి స్థానిక అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి జి. కేశవర్ధన రెడ్డి అన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్లో అసెంబ్లీ స్థాయి పిఒ, ఎపిఒలకు శిక్షణ కార్యక్ర మాన్ని జిల్లా సి విజిల్ నోడల్ అధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యం లోని మాస్టర్ ట్రయినీస్ బృందం నిర్వహించింది. ఎన్నికల శిక్షణ ల నోడల్ అధికారి ఎస్ మధుసూదన్ మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించడంలో ప్రిసైడింగ్ అధి కారి, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధి కారి పాత్ర చాలా కీలకమన్నారు. కార్య క్రమంలో సి విజిల్ నోడల్ అధికారి వెంకటేశ్వర్లు, స్థానిక తహశీల్దార్ జి.కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

తూ॥గో॥జిల్లా, కొవ్వూరు పట్టణంకు చెందిన పోలిశెట్టి గంగా మెహెర్‌బాబా కుమారుడు పోలిశెట్టి నాగేంద్రప్రసాద్ అను నేను భారత ప్రభుత్వ పాస్‌పోర్టు కార్యాలయం నుండి **U3386439** నంబరుతో పాస్‌పోర్టు పొందియున్నాను. ది. 23-04-2024వ తేదీన సదరు ఒరిజినల్ పాస్‌పోర్టు తీసుకొని జిరాక్స్ తీయించుట కొరకు మెయిన్ బజారుకు వెళ్ళుచుండగా మార్గ మధ్యలో పడిపోయినది. ఈ ఒరిజినల్ పాస్‌పోర్టు దొరికినవారు ఈక్రింద తెలియపరచిన అడ్రస్‌కు సమాచారం తెలియచేయండి.

పోలిశెట్టి నాగేంద్రప్రసాద్
S/o. గంగా మెహెర్‌బాబా, డో.నెం. 1/4/2,
మెరక వీధి, కొవ్వూరు-534350
సెల్: 8985260445

DATE OF BIRTH & NAME CHANGE

I, ANGARA BALACHANDHRADHAR, Born on 02-01-1979, R/o. D.No. 115-16-177, Mercy Colony, behind Children Hostel, Konthamuru Village, Rajamahendravaram Rural, East Godavari Dist., Andhra Pradesh, India. I have changed my Name from **ANGARA BALACHANDHRAHAR, BORN ON 22-11-1979** (Old name & Old Date of Birth) to **ANGARA BALACHANDRADHAR, Born on 02-01-1979** (New name & Date of Birth). Hence here after all my documents and correspondence will continue with my new name and Date of Birth **ANGARA BALACHANDRADHAR, Born on 02-01-1979.**

మహారాజశ్రీ ఎడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కం జూనియర్ సివిల్ జడ్జి, రామచంద్రపురం

I.A. 113/2024 in O.S. 269/2023

Between:
తోరాటి నాగేశ్వరరావు **-వాది**
మరియు
తుమ్మలపల్లి రవి, వగైరాలు **-ప్రతివాదులు**

1) తుమ్మలపల్లి శ్రీను, S/o. శ్రీరాములు, వయస్సు 36 సం॥లు, టైల్సు వర్కర్, తోటపేట, రామచంద్రపురం మండలం ***-2వ ప్రతివాది***

2) చెక్కా సూర్యకుమారి, W/o. గోపాలకృష్ణ, వయస్సు 45 సం॥లు, గృహిణి, తోటపేట, రామచంద్రపురం మండలం. ***-3వ ప్రతివాది***

పై నెంబరు దావాలో వాది ప్రతివాదులపై దావాను దాఖలు చేసి I.A. No. 113/2024 in O.S. 269/2023 U/Or 5 Rule 20 CPC ప్రకారం శ్రీ కోర్టు వారు అనేక పర్యాయములు దావా సమన్లు పంపగా మీలో 2, 3 ప్రతివాదులు బుద్ధిపూర్వకముగా దావా సమన్లు అందుకోకుండా కాలయాపన చేయుచున్నందున సదరు దావా సమన్లు పేపరు ప్రకటన ద్వారా అమలు జరుగు నిమిత్తం దావాను ది. 10-5-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని **ది. 10-5-2024వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపనలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా తీర్మానించబడును.

వాడ్రేవు సాయిప్రసాద్
రామచంద్రపురం అడ్వకేట్, రామచంద్రపురం
తేది:04-5-24 సెల్: 9885779444

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి-మామిడికుదురు

పి.గన్నవరం నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు ఎంవి.చంద్రకాంత్ మామిడికుదురు మండలంలో పెదపట్నం లంక, బి.దొడ్డవరం, అప్పనపల్లి గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను శనివారం ఆయన పరిశీలించి సూచనలు చేశారు.

సర్టిఫికెట్ పోయినది

కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, ముత్యాలమ్మ టెంపుల్ దగ్గర, పండూరు, డో.నెం.4-44/3రు నివాసియైన నందిపాటి కాశీ విశ్వేశ్వరరావు గారి కుమారుడు **NANDIPATI SRIDHAR,** వయస్సు 33 సం॥లు అను నేను యావన్మందికి తెలియ జేయునది ఏమనగా,

నా యొక్క ఎడ్యుకేషన్‌కి సంబంధించి వెల్లూరు, VIT యూనివర్శిటీ వారిచే జారీ చేయబడిన 2015వ సం॥లో నా యొక్క రిజిస్ట్రేషన్ నెం. 13 MVD 0088రు గల M.Tech. Final Pass/ Convocation Certificateను Xerox నిమిత్తం తీసుకొని ది.27-04-2024 తేదీన పండూరులోని మా ఇంటి నుండి సర్పవరం జంక్షన్‌కు బైక్‌పై వెళ్ళుచుండగా మార్గమధ్యలో సదరు సర్టిఫికెట్ పడిపోయినది. ఎంత వెతికినను దొరకలేదు. సదరు సర్టిఫికెట్ ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింది అడ్రసుకు అందజేయగలరు.

నందిపాటి శ్రీధర్
S/o. కాశీ విశ్వేశ్వరరావు, డో.నెం.4-44/3
ముత్యాలమ్మ టెంపుల్ దగ్గర, పండూరు
కాకినాడ రూరల్, కాకినాడ జిల్లా
సెల్: 8099124800

మహారాజశ్రీ రాజమండ్రి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. 203/24, O.S. 31/24

Between:
Ventrapati Ananda Kumar
...Petitioner/ Plaintiff
AND

To:
1. Akula Sowjanya, W/o. Srinivasa Rao, D.No. 4-295, Near AIMG, Venkateswara Nagar, Rajavolu.
2. Akula Srinivasa Rao, S/o. Satyanarayana, -do-, -do-.
...Respondents/ Defendants

పై నెంబరు I.A. 203/24 లో రెస్పాండెంట్లు అయిన మీకు నోటీసులు అమలు జరుపుటకు గాను **10-5-2024వ తేదీకి వాయిదా అయి వున్నది.** అందు విషయమై మీకు ఏమయిన ఆక్షేపణలు ఉన్నచో వాయిదా రోజున **ఉదయం 10.30 గం॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి తెలియపర్చుకోవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

(By Order of Court)

మద్దూరి శివ సుబ్బారావు
మద్దూరి శివరామ శశిభూషణ్
రాజమండ్రి అడ్వకేట్స్
01-5-2024 రాజమహేంద్రవరం

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE, ANAPARTHI

O.S.No. 101 / 2022

Between:
Karri Venkata Srinivasa Reddy
...Plaintiff
and
Vogireddy Satyanarayana Reddy
...Defendant

To: Defendant:
Vogireddy Satyanarayana Reddy,
S/o. Venkata Reddy, aged 56 yrs.,
Business, D.No.7-668 Dharanikota, Anaparthi

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారాను, పోస్టల్ ద్వారాను ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది. **10-05-2024** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం **10.30** ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియ జేయడమైనది. (కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

Dr. మేడపాటి ధర్మారెడ్డి,
అడ్వకేట్, ప్రతాప్‌నగర్, కాకినాడ
సెల్: 8099505050
R.V.G. పట్నాయక్, అడ్వకేట్
అనపర్తి

క్రైం వార్తలు

పదవ తరగతి విద్యార్థిని ఆత్మహత్య

ప్రజాశక్తి - నల్లజర్ల

పదవ తరగతి పరీక్షల్లో తప్పిన విద్యార్థినిని తల్లీదండ్రులు మందలించడంతో ఆ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన నల్లజర్ల మండలం పుల్లలపాడు గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..దాసరి పెద్దదుర్గారావు కుమార్తె దాసరి వనలక్ష్మి.(15) ఇటీవల కాలంలో 10వ తరగతి పరీక్షలు రాసింది. ఆ పరీక్షల్లో ఆమె ఫెయిల్ అయ్యింది. దీంతో ఆమె తల్లిదండ్రులు మందలించడంతో ఇంట్లో ఉరి వేసుకుని మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఎస్ఇబి దాడుల్లో వ్యక్తి అరెస్టు...

ప్రజాశక్తి - గోపాలపురం

ఎస్ఇబి ఆదేశాల మేరకు మండలంలోని సాగిపాడు గ్రామంలో శనివారం దాడులు నిర్వహించినట్లు ఎస్ఇబి సీఐ కెవి.స్వామి తెలిపారు. ఈ దాడులలో 20 లీటర్ల నాటు సారాతో ఒక వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్ కొరకు తరలించినట్లు తెలిపారు. ఈ దాడులలో ఎస్ఐ పి.సుధీర్, సిబ్బంది పాల్గొన్నారని తెలిపారు.

గోదావరి నదిలో దిగి యువకుడు మృతి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండలంలోని కోరుమిల్లి గోదావరి నదిలో శనివారం ప్రమాదవశాస్తు జారిపడి యువకుడు మృతి చెందాడు. అంగర ఎస్ ఐ తెలిపిన వివరాల ప్రకారం.. కోరుమిల్లి గ్రామ శివారు చిన్న కోరుమిల్లి గ్రామానికి చెందిన వింటి లోకేష్ (20) గోదావరి నదిలో దిగగా ప్రమాదవశాస్తు జారి పడి మృతి చెందాడు. లోకేష్ తండ్రి రాంబాబు కూరగాయల వ్యాపారం చేస్తూ జీవనాన్ని సాగిస్తున్నారు. ఆయనకు అవివాహితులైన ఇద్దరు కవలలైన కుమారులుండగా అందులో ఒకరైన లోకేష్ మృతి చెందాడు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని మండపేట ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

మోసం చేసిన యువకుడుపై ఫిర్యాదు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

పెళ్లి చేసుకుంటానని మాయమాటలతో నమ్మించి శారీరకంగా అనుభవించి మోసం చేసిన వ్యక్తిపై ఒక యువతి ముమ్మిడివరం పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని సూరాయి చెరువుకు చెందిన 19 ఏళ్ల యువతిపై అదే గ్రామానికి చెందిన జల్లి బైరవ స్వామి గత కొంత కాలంగా ప్రేమ వ్యవహారం సాగించి శారీరక సంబంధం కొనసాగించాడు. ఇటీవల యువతి పెళ్లి చేసుకోమని ఒత్తిడి చేయగా నిరాకరించటంతో ఆ యువతి పోలీసులను ఆశ్రయించింది. ఈ మేరకు ముమ్మిడివరం సీఐ ఎన్.కొండయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆదిత్యలో ముగిసిన క్రీడా సంబరాలు

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీలో క్రీడా సంబరాలు ముగిశాయి. ఈ క్రీడల్లో విజేతలకు ప్రిన్సిపల్ డాక్టర్ డోల సంజయ్ చేతుల మీదగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలు కూడా అవసరం అని, క్రీడలు విద్యార్థుల మానసిక, శారీరక వికాసానికి తోడ్పడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ సిహెచ్‌వి.రాఘవేంద్ర, వివిధ విభాగాల అధిపతులు అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్లు, పీడీ బి. ఆదిత్య, ఎన్.గంగాధర్ పాల్గొన్నారు.

రూ.3.28 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని తిరుపతి గ్రామంలో ఉన్న శృంగార వల్లభ స్వామి ఆలయానికి శనివారం ఒకరోజు వివిధ రూపాల్లో రూ.3.28 లక్షల ఆదాయం వచ్చిందని ఆలయ కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాస్ తెలిపారు. వివిధ దర్శనం టికెట్ల ద్వారా రూ.2,60,620, అన్నదాన విరాళాల ద్వారా రూ.51,045, కేశఖండన ద్వారా రూ.11,720, తులాభారం ద్వారా రూ 350, కానుకల ద్వారా రూ.5,120 ఆదాయం సమకూరిందని వివరించారు. యాత్రికులకు ఉదయం పులిహార ప్రసాదం, మధ్యాహ్నం మహా అన్నదానం, వేసవి ఎండలను దృష్టిలో పెట్టుకుని మజ్జిగ, మంచినీరు సరఫరా చేసామన్నారు. ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, నారాయణాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్యలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య విద్య ప్రాంగణంలో వివిధ కళాశాలలలో ఇంజనీరింగ్(2020-2024), ఎంటెక్, ఎంబిఎ, ఎంసిఎ, (2022-2024) విద్యనభ్యసిస్తున్న వివిధ దేశాలకు చెందిన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సదస్సుకు ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రొఫెసర్, ఛాన్సలర్, క్యాంపస్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించారు. డాక్టర్ ఎంఎస్.రెడ్డి అధ్యక్షోపన్యాసం చేస్తూ ఆదిత్య ఇంటర్నేషనల్ ప్రమాణాలతో క్వాలిటీ విద్యను అందిస్తూ దేశ విదేశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రుల మన్ననలు పొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంజయ్, డాక్టర్ రమేష్ మాట్లాడుతూ వివిధ దేశాలకు చెందిన విద్యార్థులు ప్రశాంత

కేరింతలు కొడుతున్న విద్యార్థులు

వాతావరణం, క్రమశిక్షణతో ఉత్తమ ఫలితాలను సాధించడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ క్యాంపస్‌లో గల వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్ డాక్టర్ ఆదిరెడ్డి రమేష్, డాక్టర్ డోలా.సంజయ్ ఎస్., ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ కో.ఆర్డినేటర్ మహమ్మద్ షమీమ్ జాఫర్ పాల్గొన్నారు. పాటలు, డాన్స్, ఫ్యాషన్ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

పెద్దపూడిలో వైసిపి అభ్యర్థి ప్రచారం

ప్రజాశక్తి - పెదపూడి

బొట్టు పెట్టి ఆహ్వానిస్తున్న మహిళలు

పెదపూడి గ్రామంలో శనివారం వైసిపి అనపర్తి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అమలౌతున్న పథకాలు అమలు కావాలంటే మరోసారి వైసిపి అధికారంలోకి రావాలన్నారు. ఈ నెల 13న జరిగే పోలింగ్‌లో వైసిపికి ఓటు వేయాలని కోరారు. నాయకులు అద్దంకి ముక్తేశ్వరరావు, పప్పు సింహాచలం, సమ్మంగి దుర్గా ప్రసాద్, మార్ని కామరాజు చౌదరి, కాకర సాయిబాబు, పందిరి సూరిబాబు పాల్గొన్నారు.

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌తో పెను ప్రమాదం : ముప్పాళ్ల

ప్రజాశక్తి - కడియం

దేశ చరిత్రలోనే ఓ తప్పుడు చట్టం ఈ ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ అని, ఇది అమల్లోకి తీసుకురావడం ద్వారా డబ్బు, అంగబలం, అధికారం ఉన్నోడిదే రాజ్యం అవుతుందని ఆంధ్రప్రదేశ్ పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు ముప్పాళ్ళ సుబ్బారావు అన్నారు. మండపేట లయన్స్ క్లబ్ హాల్లో అడ్వకేట్ రామ్మోహన్ కుమార్ అధ్యక్షతన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ పై శనివారం జరిగిన న్యాయవాదుల సెమినార్‌లో ఆయన మాట్లాడారు. గత అక్టోబర్ నెలలో ఈ యాక్ట్ ను అమలు చేస్తూ వైసిపి ప్రభుత్వం జిఒ తీసుకురావడం దుర్మార్గమన్నారు. అన్ని వర్గాల ప్రజలు దీనిని ముక్త కంఠంతో ఖండించాలని కోరారు. గుజరాత్ సహా దేశంలో ఎక్కడా ఈ యాక్ట్ అమల్లో లేదన్నారు. కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒక్కటే ఈ యాక్ట్‌ను అమల్లోకి తెచ్చిందన్నారు. ఇప్పటి వరకు భూమి యాజమాన్యపు హక్కును కోర్టులు నిర్ణయిస్తున్నాయన్నారు. ఇకపై ఈ బాధ్యత రెవెన్యూ అధికారులు తీసుకుంటారని తెలిపారు. కోర్టు పరిధిలో ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లోనే రెవెన్యూ అధికారులు అనేక రికార్డులను తారుమారు చేసి అక్రమార్కులకు, అధికారం ఉన్న వారికి కొమ్ము కాస్తున్నారని, అలాంటిది వారినే నిర్ణయాధికారులుగా నిర్ణయిస్తే ఇక న్యాయం ఎక్కడ లభిస్తుందన్నారు. ఈ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ అమల్లోకి వస్తే ముఖ్యంగా గ్రామీణ ప్రజలు, ఇంటర్ నెట్‌పై అవగాహన తక్కువగా ఉన్న వారు దారుణంగా నష్ట పోతారన్నారు. ఒకరి పేరున ఆస్తి నమోదు చేసుకున్న అనంతరం రెండేళ్లలో దానిపై హక్కుదారులు స్పందించక పోతే ఇక శాశ్వతంగా ఆ భూమి నమోదు చేసుకున్న వారిదే అవుతుందన్నారు. కనీసం దీనిని సవాల్ చేస్తూ కోర్టుకు వెళ్ళే అధికారం కూడా ఈ చట్టంలో అవకాశం లేకుండా జిఒ ఉందన్నారు. ఈ సమావేశంలో ఆలమూరు బార్ అససియేషన్ అధ్యక్షులు జె.సత్యనారాయణ, కెవిబి.సాయిరాం, కె.సునీల్‌కుమార్, వి.నరసింహమూర్తి, బి.విద్యా ప్రసన్న, ఎం.కృపావరం పాల్గొన్నారు.

హెచ్చరిక ప్రకటన

నా క్లయింటు తూ॥గో॥జిల్లా, కోరుకొండ మండలం, గాడాల గ్రామం, డో.నెం. 2-177, ఎస్.సి.వీధి కాపురస్తులు **పొడుగు నాగేశ్వరరావు గారి కుమారుడు పొడుగు సతీష్‌కుమార్** ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

ఈక్రింది షెడ్యూలు ఆస్తిని టేకి **శ్రావణి మరియు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, SME బ్రాంచ్** వగైరాలు కలిసి ఈక్రింది షెడ్యూలు ఆస్తిని కబ్జాకు పాల్పడినట్లుగా నా క్లయింటుకు తెలియ వచ్చినది. అందు విషయమై నా క్లయింటు రాజమండ్రి ప్రిన్సిపల్ జిల్లా కోర్టు నందు **L.G.O.P. No. 1/2023** అను గ్రంథమును దాఖలు చేయగా సదరు పై కబ్జాదారులు ఈక్రింది ఆస్తిని అన్యాక్రాంతము చేయుటకు ప్రయత్నించుచున్నారు. కాబట్టి సదరు ఆస్తి నా క్లయింటుకు మాత్రమే చెందిన ఆస్తి అయి వున్నందున సదరు ఆస్తిపై ఎవరైన అన్యాక్రాంతము చేయుటకు ప్రయత్నించిన వ్యవహారములు నా క్లయింటును బైండు చేయవని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

East Godavari District, Konthamuru Village, Kolamuru outcuts Rajahmundry Rural, Daba House, Survey No. and Sub Division R.S. No. 449, extent 117.32 sq.yds.

1st Item: **EAST:** Remaining property in this plot. **SOUTH:** Item No.2. **WEST:** Compound wall of Vadlamudi Nageswara Rao. **NORTH:** Property of Chintha Satyanarayana and others.

2nd Item: **EAST:** Property of Mohammad Akhtar Sharween in this property and property of others. **SOUTH:** Road. **WEST:** Compound wall of Vadlamudi Nageswara Rao. **NORTH:** Item No.1.

Will al easementary rights Buildings, Electrical Fittings etc.,

బి.ఎస్.శ్రీనివాస్
శృతి.బి, అడ్వకేట్స్
ఆల్కట్ గార్డెర్స్, రాజమండ్రి

రాజమండ్రి
05-5-2024

ఓటర్లను అభ్యర్థిస్తున్న టిడిపి అభ్యర్థి సుభాష్

పలు గ్రామాల్లో టిడిపి అభ్యర్థి ప్రచారం

ప్రజాశక్తి - కాజులూరు

మండలంలోని ఉప్పుమిల్లి, నామవానిపాలెం, పల్లెపాలెం గ్రామాల్లో టిడిపి రామచంద్రపురం నియోజకవర్గ అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కూటమి ఉమ్మడి మేనిఫెస్టో పథకాల కరపత్రాన్ని అందించారు. రాబోయే ఎన్నికల్లో టిడిపితోపాటు, జనసేన పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు భూపతిరాజు, చిట్టిరాజు, ఎంపిటిసి సభ్యులు కొప్పిశెట్టి కృష్ణమూర్తి, స్థానిక నాయకులు యాళ్ల తణి, కనకయ్య, రాయుడు భాస్కరరావు, దాట్ల విజయగోపాలరాజు, మేడిశెట్టి శేషారావు, డేగల వెంకటసతీష్ పాల్గొన్నారు.

డేవిడ్ మృతి పార్టీకి తీరనిలోటు

ప్రజాశక్తి - ఆలమూరు

నివాళులర్పిస్తున్న జగ్గిరెడ్డి

మండల కేంద్రానికి చెందిన ప్రముఖ దళిత నాయకులు, వైసిపి నేత తాళ్ళ డేవిడ్ రాజ్ హఠాన్మరణం చెందడం బాధాకరమని, ఎంఎల్‌ఏగా మరొకసారి చిర్ల జగ్గిరెడ్డిని గెలిపించాలని పరితపించి సిఎం జగన్మోహన్ రెడ్డి సమక్షంలో ఇటీవల వైసిపి పార్టీలో చేరారని అన్నారు. ఆయన శుక్రవారం ఆలమూరులో ఎన్నికల ప్రచారం అనంతరం గుండెపోటుతో తిరిగిరాని లోకాలకు వెళ్లడం పట్ల వైసిపి సంతాపం తెలియచేస్తుందని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. డేవిడ్ నివాసానికి వెళ్ళి ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులతో మాట్లాడి వారికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

FORMAT –C1

(For Candidate to publish in newspapers, TV)

DECLARATION ABOUT CRIMINAL CASES:

(As per the Judgment dated 25th September 2018 of the Hon'ble Supreme Court in W.P.(Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India and Anr)

Name and address of candidate : **BHAVANI SANKAR PRASAD MERLA**
Name of political party : **INDEPENDENT**
Name of Election : **LOK SABHA ELECTION-2024**
*Name Constituency : **6-KAKINADA LOK SABHA PARLIAMENT CONSTITUENCY, ANDHRA PRADESH**

I **BHAVANI SANKAR PRASAD MERLA,** S/o. Veeraju Merla, aged 64 years, resident of D.No. 3-1-3, Velangi, Karapa Mandal, Kakinada District, Andhra Pradesh, a candidate for the Above mentioned election, declare for public information the Following Details about my criminal Antecedents.

(A) Pending criminal cases

Sl. No	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
01	Hon'ble IV Additional Judicial Magistrate of I Class, Kakinada	C.C. No. 1018/2023	SUMMONS TO WITNESS	Sec. 506 & 155 (2) of IPC. This case is registered with an allegation that accused candidate threatened the Defacto-complainant when he came to court

(B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENCES

Sl. No	Name of Court & date (s) of Order (s)	DESCRIPTION OF OFFENCE(S) & PUNISHMENT IMPOSED	MAXIMUM PUNISHMENT IMPOSED
NIL	NIL	NIL	NIL

Place: Kakinada
Date: 03-05-2024 Sd/- **BHAVANI SANKAR PRASAD MERLA**

తాళ్లరేవులో ప్రచారం చేస్తున్న హరీష్ మాధుర్

హోరెత్తిన ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - యంత్రాంగం

పోలింగ్ తేదీ దగ్గరపడే కొలదీ ఆయా రాజకీయ పార్టీలు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నాయి. అభ్యర్థుల తోపాటు, వారి వారి కుటుంబ సభ్యులు, పార్టీ ముఖ్య నేతలు ఎండనక, కొండనక ప్రచారాన్ని సాగిస్తున్నారు.

తాళ్లరేవులో...

టిడిపి అమలాపురం పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి గంటి హరీష్ మాధుర్ శనివారం ఎస్‌సి కాలనీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శనివారం మండలం సుంకరపాలెం పంచాయతీ బాబా నగర్, ఉప్పంగల పంచాయతీలోని ఎస్‌సి కాలనీల్లో ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఎస్‌సి ప్రాంతాల అభివృద్ధిని విస్మరించిందన్నారు. ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ నిధులను పక్కదారి మళ్లించి తీరని అన్యాయం చేసిందన్నారు. ఎస్‌సిలపై దాడులు తీవ్రతరం అయ్యాయని అన్నారు. ఎస్‌సిల వ్యతిరేక ప్రభుత్వమైన వైసిపిని రాబోయే ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుత్తాల మహాలక్ష్మి, దడాల సువర్ణలత, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

పిఠాపురంలో..

మండలంలో విరవాడ గ్రామంలో జనసేన పిఠాపురం అసెంబ్లీ అభ్యర్థి పవన్ కళ్యాణ్, కాకినాడ ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌లను గెలిపించాలని మాజీ ఎంఎల్‌ఎ ఎంవివిఎస్.వర్మ సతీమణి లక్ష్మీదేవి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి, జనసేన కూటమి సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించిన కరపత్రాలను ఓటర్లకు అందించారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో జనసేన అభ్యర్థులకు గాజు గ్లాసు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు పావని, భూలక్ష్మి, నాగమణి, అన్నపూర్ణ, గాయత్రీ, పద్మ, ధనలక్ష్మి, సత్యవేణి, బోలిశెట్టి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పెద్దాపురంలో...

మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో వైసిపికి చెందిన కౌన్సిలర్లు శనివారం స్థానిక నాయి బ్రాహ్మణ కాలనీలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వైసిపి పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను దృష్టిలో పెట్టుకుని వైసిపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఆరేళ్ల వీరరాఘవ, ఆకుల కృష్ణబాపూజీ, విడదాసరి రాజా, ఇతన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సామర్లకోటలో...

వైసిపి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ వైసిపి పెద్దాపురం నియోజకవర్గ అభ్యర్థి దవులూరి దొరబాబు కుటుంబ సభ్యులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని ఉండూరు గ్రామంలో దొరబాబుకు మద్దతుగా గ్రామ ఉప సర్పంచ్ కొప్పిరెడ్డి రాధాకృష్ణ ఆధ్వర్యంలో దొరబాబు సతీమణి చంద్రకళ, కుమార్తె సార్విక ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి అయ్యరక కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ ఆవాల రాజేశ్వరి, గ్రామ సర్పంచ్ సత్యాడి ధనలక్ష్మి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రౌతులపూడిలో..

మండలంలోని గిడజం గ్రామంలో జనసేన, టిడిపి నేతలు శనివారం ప్రచారం నిర్వహించారు. మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు అందజేస్తూ కూటమి అభ్యర్థులైన కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, టిడిపి ప్రత్తిపాడు అభ్యర్థి వరుపుల సత్య ప్రభను గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కరణం సుబ్రహ్మణ్యం, నాగు, సలీం, వెంకటరమణ పాల్గొన్నారు.

పిఠాపురంలో ప్రచారం చేస్తున్న వర్మ సతీమణి

టిడిపి, జనసేన ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి - గండేపల్లి

ఎంపీ, ఎంఎల్‌ఎ అభ్యర్థులను సత్కరిస్తున్న శ్రేణులు

టిడిపి, జనసేన ఆత్మీయ సమావేశం మండలంలోని జెడ్ రాగంపేటలో శనివారం జరిగింది. ఈ సమావేశంలో టిడిపి జగ్గంపేట నియోజకవర్గ అభ్యర్థి జ్యోతుల నెహ్రూ, కాకినాడ ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, టిడిపి, జనసేన కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్, తుమ్మల బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 13న జరిగే పోలింగ్‌కు టిడిపి, జనసేన శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జగ్గంపేట నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ గుర్తు ఇవిఎం మిషన్లలో రెండో స్థానంలోనూ, జనసేన కాకినాడ ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ గుర్తు 9వ నెంబర్ స్థానంలో ఉంటుందని, ఈ మేరకు పార్టీ శ్రేణులంతా ఓటర్లకు ఆయా నెంబర్లపై డమ్మీ ఇవిఎం మిషన్ల ద్వారా అవగాహన కల్పించాలని కోరారు. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలనపై ప్రతి ఒక్కరు వ్యతిరేకత చూపిస్తూ కూటమి అభ్యర్థులను గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని, ఈ వారం రోజులు ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేసి అత్యధిక మెజార్టీతో కూటమి అభ్యర్థులను గెలిపించి రాష్ట్ర భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అభ్యర్థులను జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తుమ్మలపల్లి రమేష్ పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర, ఎస్‌విఎస్.అప్పలరాజు, ఎంపిపి తోట రవి, జడ్‌పిటిసి తోట గాంధీ, కామినేని జయశ్రీ, దాసరి తమ్మన్న దొర, కుంచె రాజా, కందుల చిట్టిబాబు పాల్గొన్నారు.

జార్జిపేటలో ప్రచారం చేస్తున్న నాయకులు

గ్రామాల్లో వైసిపి ప్రచారం

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని పలు గ్రామాల్లో వైసిపి అభ్యర్థులు పొన్నాడ సతీష్ కుమార్, రాపాక వరప్రసాద్ లను గెలిపించాలని ఎన్నికల ప్రచారం జరిగింది. ఈ సందర్భంగా జార్జి పేటలో గ్రామ కమిటీ కన్వీనర్ రెడ్డి నాగు, ఉప సర్పంచ్ పేర్ని ఆదినారాయణమూర్తి, వ్యవసాయ శాఖ రిటైర్డ్ జెడి పెట్ల సూర్యనారాయణరాజు, శాంత కుమారి, దొరబాబు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. తాళ్ళరేవు, చొల్లంగిలో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ఇండియా బుక్ అఫ్ రికార్డ్స్‌లో శ్రీ ప్రకాష్ విద్యార్థి

ప్రజాశక్తి - కోటనందూరు

గిన్నిస్ రికార్డుతో విద్యార్థి

తుని శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ లో యుకెజి విద్యార్థి బి.రియాన్ష్ ఇండియా బుక్ అఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించాడు. ఐదు సంవత్సరాల రియాన్ష్ ఆన్‌లైన్ ద్వారా జరిగిన ఎంపిక ప్రక్రియలో కేవలం 9 సెకన్లులో దక్షిణ అమెరికా ఖండంలో 13 దేశ జెండాలను గుర్తించి ఇండియా బుక్ అఫ్ రికార్డ్స్‌లో స్థానం సాధించాడు. అంతే కాకుండా ఈ విద్యార్థి ప్రపంచ పటంలో దేశాలను గుర్తించడంతో పాటు ప్రపంచ దేశ రాజధానులను మరియు భారత దేశ రాష్ట్రాల రాజధా నులను గుర్తించడంలో కూడా ప్రతిభ కనబరుస్తున్నాడు. విద్యార్థి ఈ రకమైన ఘనత చిన్న వయస్సులోనే సాధించడం హర్షణీయమని విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్.విజయ్‌ప్రకాష్ తెలిపారు. విద్యాసంస్థల అధినేత సిహెచ్ వికె. నరసింహారావు అభినందదించారు.

పల్లెల్లో కాంగ్రెస్ విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి

సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటేసీ గెలిపించాలని గ్రామీణ ప్రాంతాల్లో ఆ పార్టీ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. శనివారం మండలం లోని మర్రివీడు, తూర్పు లక్ష్మీపురం, జె.అన్నవరం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీరుకొండ సత్యనారాయణ, కార్యకర్తలతో కలిసి మండుటెండను సైతం లెక్క చేయకుండా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం లోనూ, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే దేశ పరిరక్షణ, సమగ్రత సాధ్యమవుతుందన్నారు. కాకినాడ పార్లమెంట్ అభ్యర్థి ఎంఎం పల్లంరాజు, ప్రత్తిపాడు అసెంబ్లీకి నన్ను హస్తం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మొయ్యేటి సూర్య ప్రకాశరావు, కొప్పన కోటేశ్వరరావు, కరణం శ్రీనివాస్, మొయ్యేటి నారాయణ, తాతపూడి జార్జి రాజు, మహిళా కార్యకర్తలు ఉన్నారు.

పాత్రికేయ కుటుంబాలకు ఎపిడబ్ల్యూజెఎఫ్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి - కాకినాడ

పాత్రికేయుని కుటుంబానికి సాయం చేస్తున్న యూనియన్ నాయకులు

ఇటీవల కాలంలో జిల్లాలో పలువురు పాత్రికేయులు మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులకు అంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యూజెఎఫ్) ఆర్థిక సాయాన్ని అందించింది. ప్రత్తిపాడు మండలం పెద్దనాపల్లిలో ఇటీవల మరణించిన పాత్రికేయుడు బీశెట్టి నందు బాబు, ఏలేశ్వరం మండలం లింగంపర్తిలో ఇటీవల మరణించిన పాత్రికేయుడు సుంకర సత్యనారాయణ కుటుంబాలకు రూ.10 వేలు చొప్పున ఆర్థిక సాయాన్ని ఎపిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యర్శులు వి.నవీన్‌రాజ్, ముమ్మిడి లక్ష్మణ్, కోశాధికారి ప్రగడ రామకృష్ణ, ఇతర నాయకులతో కలిసి శనివారం అంద చేశారు. అలాగే అనారోగ్యానికి గురియైన ఎండి.అధికార్, కెవివిఎస్.పట్నాయక్, బోట్ల లోవరాజులకు రూ. 5 వేలు చొప్పున సాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎపిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు వి.నవీన్ రాజ్, ముమ్మిడి లక్ష్మణ్ మాట్లాడుతూ పాత్రికేయులకు తమ సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. తమ నూతన కమిటీ ఏర్పడిన తరువాత మొదటి కార్య క్రమంలో భాగంగా పాత్రి కేయ కుటుంబ సభ్యులకు ఈ సాయాన్ని అందించినట్లు తెలి పారు అతి త్వరలోనే మిగతా సభ్యులందరికీ ఈ ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. మరణించిన విలేకరుల కుటుంబ సభ్యులకు తమ సంఘం ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని కుటుంబ సభ్యులకు మనోధర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎండి.అధికార్, ఉపాధ్యక్షుడు బోట్ల లోవరాజు, సీనియర్ జర్నలిస్టు కొత్తూరు బాబురావు, పురె త్రినాథ్, సత్య, మాధవ్, తదితరులు పాల్గొన్నారు.

చెక్కును అందిస్తున్న నల్లమిల్లి సుగుణ

ఆటో డ్రైవర్ వైద్యానికి 'చేయూత' రూ.లక్ష సాయం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

ఆటో డ్రైవర్ వైద్యం కోంస చేయూత సంస్థ రూ.1 లక్ష ఆర్థిక సాయాన్ని అందించింది. వివరాల్లోకి వెళ్లితే.. కాకినాడ రూరల్ ప్రాంతానికి చెందిన ఆటో డ్రైవర్ శేషగిరి ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించు కుంటున్నాడు. ఈ నేపథ్యంలోనే శేషగిరికి మెదడులో మాస్టర్ గ్లాండ్ పక్కన కణితి ఏర్పడి చూపు మందగించింది. ఆ సమయంలో దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ డ్రైవర్‌కు ఉపాధ్యాయుడు, చేయూత సంస్థ ప్రతినిధి శ్రీనివాస్ వినీల్ మాట సాయంగా చేయూత సంస్థ బాధ్యుల దృష్టికి తీసుకెళ్లాలని సలహా ఇచ్చారు. దీంతో శేషగిర తన సమస్యలను చేయూత సంస్థ దృష్టికి తీసుకెళ్లాడు. దీంతో చేయూత సంస్థ ప్రతినిధులు నిజనిర్ధారణ చేసుకుని సంస్థ సభ్యుల ద్వారా నిధుల సమీకరణ చేశారు. అతని వైద్యానికి అవసరమైన రూ.1 లక్షను ఆదిత్య విద్యా సంస్థల డిగ్రీ కళాశాల సెక్రటరీ, రెడ్ క్రాస్ సొసైటీ వైస్ ఛైర్మెన్ డాక్టర్ నల్లమిల్లి సుగుణ చేతుల మీదుగా శనివారం అందించారు. చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్ష కార్యదర్శులు రవికుమార్, అలీమ్ మాట్లాడుతూ తమ సంస్థ సభ్యులైన ఉద్యోగ, ఉపాధ్యాయులు, యువత మానవత్వమే తమ సంస్థ ద్వారా సాయం అందించగల్గుతున్నామని తెలిపారు. ఎదుటి వారి కష్టానికి తోడుగా తమ కష్టార్జితాన్ని అందించినపుడే అభాగ్యులకు అండగా ఉండవచ్చునని అన్నారు. ఈ కార్ర్యమంలో చేయూత ఆర్థిక కార్యదర్శి చింతా నారాయణ మూర్తి, ఉపాధ్యక్షులు వల్లీ బాషా, చేయూత సభ్యులు శ్రీనివాస్ వినీల్, మాచారెడ్డి, భాస్కర్ రెడ్డి, పవన్, మాధవ్ పాల్గొన్నారు.

డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - సామర్లకోట

సభలో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి తంగెళ్ల, చిత్రంలో చినరాజప్ప

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమల్లోకి రాగానే డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు గ్రీన్ టాక్స్ రుసుం తగ్గింపునకు చర్యలు తీసుకుంటామని టిడిపి పెద్దాపురం నియోజకవర్గ అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్ప, జనసేన కాకినాడ ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ హామీ ఇచ్చారు. శనివారం సామర్లకోట లారీ ఓనర్స్, వర్కర్స్ అసోసియేషన్ సభ్యులు కూటమి అభ్యర్థులకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా లారీ స్టాండ్ ఆవరణలో నిర్వహించిన సభకు జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ.25 వేలకు పెంచిన గ్రీన్ టాక్స్‌ను పాత పన్నుకు కుదించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్థానిక పరిశ్రమలు, భారత ఆహార సంస్థ గోదాముల్లో స్థానిక లారీలకే లోడింగ్ ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు చేపడతామని, ఒక్కో డ్రైవర్‌కు రెండు సెంట్లు చొప్పున తొలి విడతగా ప్రాధాన్యత ఇచ్చి డ్రైవర్స్ కాలనీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో సైకిల్, గాజు గ్లాస్ గుర్తులకు ఓట్లు వేసి తమను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దుర్గాప్రసాద్, కార్యదర్శి కృష్ణ, మాజీ అధ్యక్షులు ముత్యం రాజబాబు, కూటమి నాయకులు అడబాల కుమారస్వామి బడుగు శ్రీకాంత్, కంటే బాబు, బలుసు వాసు, గొల్తి సత్యనారాయణ, మంచం సాయిబాబు, సరోజ వాసు, పార్టీ నాయకులు కార్యకర్తలు, అసోసియేషన్ల సభ్యులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ పరిశీలన

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

జిల్లాలో ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న ఎన్నికల సిబ్బందికి చెందిన పోస్టల్ బ్యాలెట్ పంపిణీ ప్రక్రియను శనివారం సాయంత్రం నోడల్ అధికారి కె ఆర్.కృష్ణ నాయక్ తో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, ఇతర జిల్లాలకు చెందిన సుమారు 3850 మంది కి చెందిన పోస్టల్ బ్యాలెట్ పత్రాలు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కార్యాలయం నుంచి నోడల్ అధికారి తీసుకునివచ్చామని తెలిపారు. వీటిలో అధిక శాతం కోనసీమ, కాకినాడ, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లా లకీ చెందిన పోస్టల్ బ్యాలెట్ పత్రాలు వచ్చాయని తెలిపారు. వాటిని ఆర్వోలకీ పంపి వాటిని ఎన్నికల విధుల్లో ఉండే ఉద్యోగులకు ఫెసిలిటేషన్ కేంద్రాలలో ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని స్పష్టం చేశామన్నారు. అక్కడ విధుల్లో ఉన్న సిబ్బందికి కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. శుక్రవారం జిల్లాకి చెందిన ఇతర జిల్లాల ఉద్యోగుల వివరాలకు సంబంధించిన బ్యాలెట్ పత్రాలు అందచేసి, మన జిల్లాలో పనిచేస్తున్న వారికి చెందిన పోస్టల్ బ్యాలెట్ పత్రాలు నోడల్ అధికారి కృష్ణ నాయక్ తీసుకుని వచ్చామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కెఆర్ఓసిసి డిప్యూటీ కలెక్టర్, పోస్టల్ బ్యాలెట్ నోడల్అధికారి కృష్ణ నాయక్, ట్రయినీ డిప్యూటీ కలెక్టర్ ఎం. భాను ప్రకాష్, ఇతర ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ కోసం ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు

గోపాలపురం గోపాలపురం నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికల విధులలో పాల్గొనే అధికారులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా వారి ఓటు వినియోగించు కోవాలని ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేశామని నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి కేవిఎల్ శివ జ్యోతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 6న మధ్యాహ్నం రెండు గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు అంబేద్కర్ గురుకులం బాలికల రెసిడెన్షియల్ స్కూలు గోపాలపురం నందు ఏర్పాటు చేశామని, దీనిని పిఒ, ఎపిఒలు తమ పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలన్నారు. రెండవ ర్యాండ మైజేషన్ తరువాత గోపాలపురం నియోజక వర్గంలో ఎన్నికల విధుల్లో ఉన్న పిఒ, ఎపిఒలకు ఇక్కడే ఫెసిలిటేషన్ సెంటర్ను నిర్వహిస్తారని తెలిపారు. అదేవిధంగా ఈనెల 8న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు గోపాలపురం అంబేద్కర్ గురుకుల పాఠశాల రెసిడెన్షియల్ స్కూలు నందు ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ నందు ఎన్నికల విధులను పాల్గొనే అధికారులు ఒపిఒలు, సెక్టార్ అధికారులు, బూత్ లెవెల్ అధికారులు, వీరితోపాటు ఇతర అధికారులు తమ పోస్టల్ బ్యాలెట్ సదుపాయం వినియోగించుకోవాలన్నారు. రెండవ ర్యాండమైజేషన్ తరువాత గోపాలపురం నియోజకవర్గంలో ఎన్నికల విధుల్లో ఉన్న ఒపిఒలు అందరికీ ఇక్కడే ఫెసిలిటేషన్ సెంటర్ను నిర్వహిస్తారన్నారు. దీనిపై అందరూ అర్హత కలిగిన ఫారం 12 సమర్పించి సంబంధిత రిటర్నింగ్ అధికారి చేత బాలెట్ జారీ చేయబడిన వారందరూ పోటీ చేయు అభ్యర్థులు లేదా వారి యొక్క ఏజెంట్ల సమక్షంలో నిర్వహించు ఫెసిలిటేషన్ సెంటర్ లో వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

పరిశీలిస్తున్న కలెక్టర్ మాధవీలత, ఇతర అధికారులు

8న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

రాజానగరం మండలం పాలచర్లలో బివిసి ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో ఈ నెల 8న రాజానగరం నియోజకవర్గం సార్వత్రిక ఎన్నికల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.చైత్ర వర్షిణి కోరారు. ఉదయం 7:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్య రావాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ తో ఓటు హక్కు వినియోగించుకోడానికి పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ను ఏర్పాటు చేశామని చెప్పారు.

చిన్నారులతో గూడూరి శ్రీనివాస్, తలారి వెంకట్రావు

గ్రామాల్లో వైసిపి అభ్యర్థుల రోడ్ షో

ప్రజాశక్తి-తాళ్లపూడి

మండలంలోని తాళ్లపూడి ప్రక్కలంక పైడిమెట్ట గ్రామాల్లో శనివారం రాజమహేంద్రవరం వైసిపి ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, కొవ్వూరు అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి అభ్యర్థి తలారి వెంకట్రావు రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ సుపరిపాలన ప్రజలకు అందాలంటే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రోడ్ షో కార్యక్రమంలో ఎంపిపి జొన్నకోటి పోసిరాజు, జెడ్పి వైస్ ఛైర్పర్సన్ పోసిన శ్రీలేఖ, వైసిపి మండల శాఖ అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వరరావు ఆయా గ్రామాల మండల నాయకులు పాల్గొన్నారు.

ముక్కామలలో వైసిపి అభ్యర్థి శ్రీనివాస్‌నాయుడు ప్రచారం

పెరవలి : మండలం ముక్కామల గ్రామంలో శనివారం సాయంత్రం వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి జి.శ్రీనివాస్ నాయుడు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్లు, డ్రయినేజీ, ఇళ్ల స్థలాలు, గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రం, వైయస్సార్ హెల్త్ క్లినిక్ పలు అభివృద్ధి పథకాలు గ్రామానికి ఎన్నడి లేనివిధంగా అభివృద్ధి చేసి చూపామన్నారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకే వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కేతా ఎంపిపి కె.సీతారాం ప్రసాద్, వైస్ ఎంపీపీ వేంద్ర శ్రీనివాస్ త్రిమూర్తులు రేలంగి ఏసు గండేపల్లి త్రిమూర్తులు అరిగెల శ్రీను నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

బల్లిపాడులో ముప్పిడి ప్రచారం

తాళ్లపూడి: బల్లిపాడు గ్రామంలో కూటమి బలపరిచిన కొవ్వూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సందర్భంగా ముప్పిడి మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలను ఓటర్లకు వివరించారు. ఎన్నికల్లో ఉమ్మడి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో ముప్పిడి వెంట టిడిపి మండల శాఖ అధ్యక్షుడు నామాన పరమేశ్వరరావు ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉమ్మడి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలపై..

చాగల్లు : బ్రాహ్మణగూడెం గ్రామంలో శనివారం కూటమి బలపరిచిన కొవ్వూరు నియోజకవర్గం టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావుకు మద్దతుగా ఆయన సతీమణి ముప్పిడి సుజాత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా సూపర్‌సిక్స్ పథకాలను ఆమె ఓటర్లకు వివరించారు. కొవ్వూరు నియోజకవర్గం అభ్యర్థి, తన భర్త ముప్పిడి వెంకటే శ్వరరావు, రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరిని గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమం లో టిడిపి, బిజెపి,జనసేననాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

తీపర్రులో దుర్గేష్ ఎన్నికల ప్రచారం

పెరవలి : మండలం తీపర్రు గ్రామంలో కూటమి బలపరిచిన నిడదవోలు నియోజకవర్గం జనసేన పార్టీ ఎంఎల్ఎ అభ్యర్థి కందుల దుర్గేష్, నియోజవర్గ టిడిపి ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు, నియోజకవర్గం జనసేన, టిడిపిల సమన్వయకర్త భోగవల్లి ప్రసాద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దుర్గేష్ మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాల వారికి మ్యానిఫెస్టో అందరికీ సమ విభాగంగా ఉందన్నారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు కంటిపూడి సూర్యనారాయణ, ప్రత్తిపాటి ప్రసాద్ కుమార్, సింహాద్రి సత్యనారాయణ, అతికాల శ్రీను, పిప్పర రవి భూపతిరాజు రవివర్మ తదితరులు పాల్గొన్నారు.

కార్డెన్ సెర్చ్ చేస్తున్న పోలీసులు

రాజీవ్ గృహకల్ప అపార్ట్‌మెంట్‌లో కార్డెన్ సెర్చ్

ప్రజాశక్తి-రామచంద్రపురం

పట్టణంలోని ముచ్చిమిల్లి రాజీవ్ గృహకల్ప అపార్ట్మెంట్స్‌లో శనివారం పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. రామచంద్రపురం డిఎస్‌పి బి.రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు, కేంద్ర బలగాలతో కార్డెన్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా బయట వ్యక్తులు ఈ అపార్ట్మెంట్లో ఉంటూ అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారనే సమాచారం వరకు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. తెల్లవారుజాము నాలుగు గంటల నుంచి ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా పలు మద్యం బాటిళ్ళు, ఏ విధమైన పత్రాలు లేనీ 28 మోటార్ సైకిల్‌లను పోలీసులు స్వాధీనం చేసుకుని రామచంద్రపురం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం స్థానికులతో మాట్లాడుతూ స్థానికేతర్లు నివాస ఉన్నవారు వివరాలు తెలియజేయాలని ఎవరైనా సాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో సిఐ పి.దొరరాజు, రామచంద్రపురం ఎస్ఐ సురేష్ బాబు, కె.గంగవరం ఎస్ఐ జానీ బాషా సిబ్బంది పాల్గొన్నారు.

బలభద్రపురంలో చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి-బిక్కవోలు

బలభద్రపురం లారీ యూనియన్ ఆఫీస్ వద్ద లారీ యూనియన్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. శనివారం చలివేంద్రం వద్ద మంచి నీరుతో పాటు మజ్జిగ, రస్నా పంపిణీ చేశారు. వీటిని లారీ యూనియన్ అసోసియేషన్ సభ్యులలో ఒకరైన చిన్నం గని రెడ్డి, వారి కుమారుడు అశోక్ రెడ్డి సమకూర్చారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

ప్రజాశక్తి-గోపాలపురం

ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, ఉచిత న్యాయ సలహాలకు మండల లీగల్ సర్వీస్ ను సద్వినియోగం చేసుకోవాలని కొవ్వూరు సెకండ్ ఎడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జి. సాయికృష్ణ అన్నారు. శనివారం మండలంలోని కరకపాడు పంచాయతీ వద్ద న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జడ్జి సాయి కృష్ణ మాట్లాడుతూ ఎటువంటి వివాదాలు కోర్టు కేసులు లేని గ్రామంగా కరగపాడు గ్రామం నిలిచిందని తెలిపారు. అందుచేత ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు మేరకు గ్రామ ప్రజలకు చట్టాల పట్ల అవగాహన కల్పించడం కొరకు ఈ సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా భూ యజమాని హక్కులు, భూ వివాదాలు పై అవగాహన కల్పించారు. నిరుపేదలు ఉచితంగా న్యాయ సేవలను పొందేందుకు మండల లీగల్ సర్వీసును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఖాళీ ప్రాంసరీ నోట్లు పై సంతకాలు పెట్టరాదని తెలిపారు. చెక్కు బౌన్స్‌లు వాటిపై అవగాహన కల్పించారు. కోర్టుల్లో పెండింగ్లో ఉన్న కేసులకు రాజి పడేందుకు లోక్‌అదాలత్ ద్వారా రాజీ పడడం ద్వారా సమయం, డబ్బు ఆదా అవుతుందని తెలిపారు. బాల్య వివాహాలను అరికట్టాలని వాటి వల్ల ఎదురయ్యే సమస్యలను వివరించారు.చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు చిన్న వయసు నుండి చట్టాలపై అవగా హన ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పి. తారా కుమారి, జానపాటి చంద్రశేఖర్, ఎస్ఐ కె.సతీష్ కుమార్, సర్పంచ్ బొమ్మన నాగలక్ష్మి, పిఎల్‌వి జానపాటి రత్న కిషోర్, పంచాయతీ కార్యదర్శి రాంబాబు, రవితేజ, గ్రామ పెద్దలు బొమ్మిన నాగరాజు, జక్కు సూర్యచంద్రం, ప్రజలు పాల్గొన్నారు.

న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న జడ్జి సాయి కృష్ణ

బిఎస్‌పి అభ్యర్థుల ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-కడియం

బహుజన సమాజ్ పార్టీ(బిఎస్పి) రాజమహేంద్రవరం పార్లమెంట్ అభ్యర్థి పడమట గణేష్ రావు, రాజమహేంద్రవరం రూరల్ ఎంఎల్ఎ అభ్యర్థి కొండపల్లి సూరిబాబు శనివారం కడియం అంబేద్కర్ సెంటర్లో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తమ ఎన్నికల ప్రచారాన్ని బిఎస్‌పి నాయకుల తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని హక్కులను రక్షించుకోవాలంటే బిఎస్‌పిని గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం మండలం లోని పలు గ్రామాల్లోఎన్నికల ప్రచారం నిర్వహించి ప్రజలను కలిసి ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో బిఎస్‌పి నాయకులు ఇసుకపట్ల రాంబాబు, కొంకిరమేష్, జిత్తుగ రాజేష్, కె.సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

కానూరులో ..

పెరవలి మండలం కానూరు గ్రామంలో బిఎస్‌పి ఎంఎల్ఎ అభ్యర్థి గుమ్మాపు చిత్రసేన్ ఇంటింటా ప్రచారం శనివారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ఏనుగు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో వెన్నపు సుధాకర్, జీడిగుంట వెంకటేశ్వరరావు, మర్రి మహాలక్ష్మి, గుడపాటి వెంకటేశ్వరరావు, బత్తుల వెంకటరత్నం, నల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు

మిర్తిపాడులో 'బత్తుల' సతీమణి ప్రచారం

ప్రజాశక్తి-సీతానగరం

మండలంలో శనివారం రాత్రి కూటమి బలపరిచిన రాజానగరం నియోజకవర్గ జనసేన పార్టీ ఎంఎల్ఎ అభ్యర్థి బత్తుల బలరామకృష్ణకు మద్దతుగా ఆయన సతీమణి వెంకటలక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూటమి నాయకులతో కలిసి మిర్తిపాడు గ్రామంలో ఇంటింటా ప్రచారం చేశారు. గాజు గ్లాసు కు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. కార్యక్రమంలో జన సేన, టిడిపి, బిజెపి కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో మహిళా సదస్సు

ప్రజాశక్తి-నల్లజర్ల

స్థానిక స్టార్ గ్రాండ్ కళ్యాణ మండపం నందు టిడిపి ఆధ్వర్యంలో నల్లజెర్ల, ద్వారకా తిరుమల మండలాలకు చెందిన మహిళలతో సదస్సు శనివారం నిర్వహించారు. కూటమి బలపరిచిన గోపాలపురం నియోజకవర్గం టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి మద్దిపాటి వెంకటరాజు మాట్లాడారు. సమాజంలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమైనదని వివరించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు మాట్లాడుతూ ఇంటింటా బొట్టు పెట్టే కార్యక్రమాన్ని ప్రారంభించి ఓట్లు అభ్యర్థించాలని మహిళలను కోరారు కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తాతిన సత్య నారాయణ, పసుమర్తి రతీష్, ఎలమాటి శ్రీనివాసరావు, జమ్ముల వీర వెంకట సతీష్, యత్తనపూడి బ్రహ్మరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల యుద్ధం.. అభ్యర్థులంతా సిద్ధం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఎన్నికల యుద్ధానికి అభ్యర్థులంతా సిద్ధమయ్యారు. నామినేషన్ ఉపసంహరణల అనంతరం ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 297 మంది అభ్యర్థులు బరిలో నిలిచిన విషయం విదితమే. వయో వృద్ధులు హోమ్ ఓటింగ్ ద్వారా ఇప్పటికే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. జనరల్ పోలింగ్‌కు మరో వారం రోజులు మాత్రమే గడువు ఉండటంతో అభ్యర్థులు ఓట్లగాలానికి తెరలేపినట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకూ ప్రచార కార్యక్రమాల ద్వారా బిజీబిజీగా గడిపిన నేతలంతా ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. పల్లెల్లో రూ.1000 నుంచి రూ.1500 చొప్పున, పట్టణాల్లో రూ.1500 నుంచి రూ.200 చొప్పున పంపిణీకి సమాయత్తం అవుతున్నట్టు సమాచారం. ఇంకో వైపు సామాజిక వర్గాల వారీగా ఓటర్లను గుర్తించి సామాజికవర్గ పెద్దలతోనే ఓటుకు నోటు పంపిణీ చేసేందుకు పరిశీలిస్తున్నట్టు చెబుతున్నారు. పెద్ద మొత్తంలో నగదు తీసుకుని ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయడం కుదరదని భావించి ఆయా ప్రాంతాలను ఎంచుకొని సామాజికవర్గ పెద్దలతోనే పని పూర్తి చేసేందుకు యోచిస్తున్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు తీసుకునేందుకు ఎలక్షన్ కమిషన్ సీ విజిల్ పేరుతో నూతన విధానం అమల్లోకి తెచ్చిన విషయం

విదితమే. ఈ నేపథ్యంలో నగదు పంపిణీకి యత్నించి పట్టుబడినట్లయితే సదరు వ్యక్తులతో పాటు అభ్యర్థులూ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని సుస్పష్టం.

చర్చనీయాంశమైన గాజుగ్లాసు సింబల్

గాజు గ్లాసు సింబల్ వారం రోజులు చర్చనీయాంశమైంది. గాజు గ్లాసు సింబల్‌ను ఫ్రీ సింబల్‌గా ప్రకటించడతో స్వతంత్ర అభ్యర్థులు సింబల్ కోసం పోటీ పడ్డారు. అధిక శాతం మంది కోరడంతో అధికార యంత్రాంగం లాటరీ పద్ధతిన ఆ సింబల్‌ను కొందరికి కేటాయించింది. అయితే ఆ సింబల్ లభించిందనే సంతోషం కేవలం 48 గంటలలోనే ఆవిరైంది. కోర్టు ఆదేశాలతో కొన్ని నియోజక వర్గాలలో ఆ సింబల్‌ను రద్దు చేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు గత ఎన్నికలలో గాజు గ్లాసు సింబల్ ద్వారా పోటీ చేసిన విషయం విధితమే. తాజా ఎన్నికల ప్రచార కార్యక్రమాలలోనూ ఆ సింబల్‌నే ప్రచారం చేశారు. సాంకేతిక కారణాల రీత్యా ఆ పార్టీకి మాత్రమే పరిమితం చేయలేమని ఎలక్షన్ కమిషన్ చెప్పినప్పటికీ జనసేనాని వెనకడుగు వేయలేదు. కొన్ని నియోజకవర్గాలలో ఇప్పటికీ గాజు గ్లాసు సింబల్‌పై స్వతంత్ర అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. ఆయా నియోజక వర్గాలలో కూటమి నేతలపై ప్రభావం చూపే అవకాశం లేకపోలేదు. ఈ పరిస్థితిని అధిగమించేందుకు ఎటువంటి జాగ్రత్తలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది. లేని పక్షంలో టిడిపి కూటమి ఓట్లు చీలిపోయే ప్రమాదం పొంచి ఉంది.

ఠారెత్తిస్తున్న ఎండలు

భానుని ప్రతాపానికి ప్రజలు అల్లాడిపోతున్నారు. ఉదయం 9 గంటల నుంచే ఎండలు ఠారెత్తిస్తున్నాయి. జిల్లాలో సరాసరి ఉష్ణోగ్రతలు 41 డిగ్రీలకు చేరాయి. దీంతో మధ్యాహ్నం ప్రజలు బయటకు వచ్చేందుకు వెనకడుగు వేస్తున్నారు. మధ్యాహ్న సమయంలో ప్రధాన కూడళ్లు సైతం ఖాళీగా దర్శనమిస్తున్నాయి. వేసవి తాపం నుంచి సేద తీరేందుకు ప్రజలు కొబ్బరి బోండాలు, శీతల పానీయాలను ఆశ్రయిస్తున్నారు. చలివేంద్రాలు ఏర్పాటు చేయడంలో మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లు వెనుకపడ్డాయి. దీంతో సామాన్యుల పరిస్థితి దయనీయంగా మారింది. వైద్య ఆరోగ్య శాఖ సైతం అప్రమత్తత లేకపోవడంతో అక్కడక్కడా వడదెబ్బ మరణాలు నమోదవుతున్నాయి. ఇప్పటికైనా అధికార యంత్రాంగం ప్రత్యేక చొరవ చూపి ప్రజారోగ్యం కాపాడాల్సిన బాధ్యతను తీసుకోవాలి.

ఇవిఎంల కమిషనింగ్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ నివాస్

నేటి నుంచి ఇవిఎంల కమిషనింగ్

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ సిటీ నియోజకవర్గంలో పోలింగ్‌కు ఇవిఎంలను సిద్ధం చేసే కమిషనింగ్ ప్రక్రియ ఆదివారం నుంచి ప్రారంభం కానుంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జె.నివాస్ శనివారం స్థానిక మెక్లారిన్ గ్రౌండ్స్ ఆవరణలోని ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం వద్ద పరిశీలించారు. సిటీ రిటర్నింగ్ అధికారి జె.వెంకటరావు ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను కలెక్టర్‌కు వివరించారు. ఎటువంటి సమస్యలు, ఇబ్బందులు లేకుండా ఈ ప్రక్రియను నిర్దేశించిన వ్యవధిలో వేగంగా పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి ఎన్నికల సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇ పి.సత్యకుమారి, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్లు నాయుడు, అనిల్, సర్వేయర్ ఆచార్యులు, ఇతర సిబ్బంది ఉన్నారు.

చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేస్తున్న కలెక్టర్

చెక్ పోస్టును తనిఖీ చేసిన కలెక్టర్

ప్రజాశక్తి - సామర్లకోట

వాహనాల తనిఖీల్లో అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రతి వాహనాన్నీ క్షుణ్ణంగా పరిశీలించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ నివాస్ ఆదేశించారు. సామర్లకోట మండలం ఉండూరు చెక్ పోస్ట్‌ను శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎన్నికల వేళ చెక్‌పోస్ట్ వద్ద ప్రతి వాహనాన్నీ క్షుణ్ణంగా పరిశీలించాలని, అనుమానాస్పదంగా కనిపించే వాహనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ నివాస్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట సిఐ సురేష్, చెక్ పోస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రచారాలు, ప్రకటనలకు అనుమతి తప్పనిసరి

ప్రజాశక్తి-అమలాపురం

ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రసారమాధ్యమాల పాత్ర అత్యంత కీలకమని ఓటర్లకు హక్కులు బాధ్యతలను మీడియా గుర్తు చేస్తూ ఉంటుందని కోనసీమ జిల్లా సాధారణ ఎన్నికల పరిశీల కులు రాజేశ్వర్ గోయల్ పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్లోని మీడియా సర్టిఫికేషన్ కో ఆర్డినేషన్ మీడియా సెంటర్‌ను అయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సర్టిఫికేషన్ కేంద్రం పనితీరుపై ఆరా తీశారు. రికార్డుల ఆధారంగా చెల్లింపు వార్తలు, ప్రసార మాధ్యమాలపై నిఘా వ్యవస్థ పనితీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీలు, పోటీలో ఉన్న అభ్యర్థులు వివిధ ఎలక్ట్రానిక్ ప్రసార మాధ్య మాల్లో ప్రసారమయ్యే రాజకీయ ప్రకటనలకు ముందస్తు అనుమతిని ఎంసిఎంసి ద్వారా జారీ చేయాలన్నారు. ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు మీడియా సహకారంతో అందరూ పూర్తి సమన్వయం వహించాలని సూచించారు. చెల్లింపు వార్తలను ఈ కమిటీ పర్యవేక్షణ తీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు మీడియా ఉల్లంఘనలను కూడా గుర్తించి ఎప్పటికప్పుడు జిల్లా ఎన్నికల అధికారి సంబంధిత రాజకీయ పార్టీ అభ్యర్థులకు నోటీసులు జారీ చేస్తూ తగు చర్యలపై ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. ఎన్నికల నిర్వహణపై పూర్తి సమాచారాన్ని ఎగ్జిబిషన్ మాదిరిగా ప్రదర్శించి ప్రతి ఒక్కరికి

మీడియా సెంటర్‌ను పరిశీలిస్తున్న రాజేశ్వర్ గోయల్

అవగాహన కల్పిస్తున్న తీరు బాగుందన్నారు. ఎంసిఎంసి కన్వీనర్ కె.లక్ష్మీనారాయణ పలు మీడియా అంశాలను సాధారణ పరిశీలకుల దృష్టికి తెచ్చారు. సామాజిక మాధ్యమాలు వివిధ ఛానల్స్‌లో ప్రసారమయ్యే రాజకీయ ప్రకటనలకు సంబంధించి వీడియో రికార్డింగ్ చేస్తూ కోడ్ ఉల్లంఘనలపై సంబంధిత అభ్యర్థులకు నోటీసులు జారీ చేస్తూ ఆ ప్రకటన ఛార్జీలను అభ్యర్థి ఖాతాలో జమయ్యేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలు లేదా వారి తరపున ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రచార ప్రకటనలకు అనుమతి పొందడం కోసం నిర్ణీత నమూనాలో సమర్పి స్తున్నారని తెలిపారు.

పార్టీలో చేరిన వారితో ఎంఎల్ఎ చినరాజప్ప

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని చంద్రపాలెం గ్రామానికి చెందిన పలువురు శనివారం టిడిపిలో చేరారు. శనివారం అచ్చంపేటలో ఉన్న ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన వారికి ఎంఎల్ఎ కండువాలు వేశారు. గ్రామానికి చెందిన గున్నా బత్తుల చల్లారావు, డేగల సత్యనారాయణ, తలాటం అచ్యుతరామయ్య, డేగల మురళీకృష్ణ, తదితరులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాజప్ప మాట్లాడుతూ పార్టీలో చేరిన వారంతా పార్టీ విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఎన్నికల నిర్వహణ

ప్రజాశక్తి అమలాపురం

సాధారణ ఎన్నికల-2024 నేపథ్యంలో అనుమానిత, అసాధారణ బ్యాంకు లావాదేవీలపై డేగ కన్నుతో నిఘా పెట్టాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి హి మాన్సు శుక్లా సూచించారు. ఈ విషయంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంతో సమన్వయం, వేగంగా సమాచార మార్పిడితో సత్ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. ఎంసిఎంసి ద్వారా సర్టిఫికేషన్, సీ-విజిల్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన ఫిర్యాదుల పరిష్కారం, ఎలక్షన్ సీజర్ మేనేజ్ మెంట్ ద్వారా పటిష్టమైన చర్యలు కొనసాగుతు న్నాయన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళికి సంబంధించి కేసులు బుక్ చేయాలన్నారు. సరిహద్దు చెక్ పోస్టులు, అంతర జిల్లా చెక్ పోస్టుల వద్ద నిఘా వ్యవస్థలు పటిష్టం చేశామన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా అభ్యర్థుల వ్యయ పరిశీలన ఇతర అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించామన్నారు. ప్రజాస్వామ్య స్ఫూర్తితో ప్రలోభాలు లేని వాతావరణంలో ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు సమన్వయంతో పని చేయాలన్నారు.

నాయకులతో ప్రచారంలో పాల్గొన్న వంగా గీత

పిఠాపురంలో హోరా హోరీ ప్రచారం

ప్రజాశక్తి-యు.కొత్తపల్లి

పిఠాపురం నియోజకవర్గంలో వైసిపి, జనసేన పార్టీల మధ్య ప్రచారం హోరా హోరీగా సాగుతోంది. జనసేన పార్టీ అభ్యర్థి పవన్ కళ్యాణ్‌కు మద్దతుగా సినీ, టీవీ నటీనటులు పిఠాపురంలోనే బస చేసి రాత్రీ పగలూ తేడా లేకుండా స్థానిక నాయకులు, కార్యకర్తలను వెంటబెట్టుకుని ప్రచారం నిర్వహిస్తున్నారు. శనివారం ఉదయం ఉప్పాడ మాజీ సర్పంచ్ బంధన నందీశ్వరిని కాకినాడ ఎంపీ పార్లమెంట్ అభ్యర్థి తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ సతీమణి కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. వైసిపి అభ్యర్థి వంగా గీత సైతం ప్రచారంలో దూకుడు పెంచారు. ఓటర్లను ఆకట్టుకునేందుకు ఇరు పార్టీల నేతలు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే వరుణ్ తేజ్, వైష్ణవి తేజ్, సుడిగాలి సుధీర్, గెటప్ శ్రీను, హైపర్ ఆది, జానీ మాస్టర్, గబ్బర్ సింగ్ టీమ్, సీరియల్ నటీమణులు, నటులు ప్రచారంలో పాల్గొంటున్నారు.

ఘనంగా బుద్ధిస్ట్ సొసైటీ ఆవిర్భావ వేడుకలు

ప్రజాశక్తి-ముమ్మిడివరం

బోధిసత్వ భీమ్ రావ్ రాంజీ అంబేడ్కర్ కలలుగన్న బౌద్ధ భారత్‌ను సాకారం చేయడానికి దేశ మూలవాసులంతా సంసిద్ధులు కావాలని బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు పెనుమాల సుధీర్ పిలుపునిచ్చారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక పోలమ్మ చెరువు బుద్ధ పార్క్ అవరణలో బిఎస్ఐ మండల అధ్యక్షుడు కె.సింహాద్రి వర్య ఆధ్వర్యాన శనివారం బిఎస్ఐ 69వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న జాతీయ కార్యవర్గ సభ్యుడు ఎస్ఎస్ఆర్ భూపతి డాక్టర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేయగా, జిల్లా అధ్యక్షుడు సుధీర్ జెండాను ఎగర వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ 1955 మే 4న బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియాను స్థాపించి, బౌద్ధ భారత్ నిర్మాణానికి నాంది పలకడమే కాక 1956 అక్టోబర్ 14న అశోక విజయదశమి సందర్భంగా నాగపూర్ దీక్షా మైదానంలో సుమారు 6 లక్షల మంది అనుయాయులతో బౌద్ధం స్వీకరించి ప్రాచీన బౌద్ధ భారత నిర్మాణానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. అంబేడ్కర్ అశయాల సాధనకు ఆయన అనుయాయులు బౌద్ధులుగా మారాలని

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న బుద్ధిస్టు సొసైటీ నాయకులు

పిలుపునిచ్చారు. అనంతరం ఈ నెల 26న అదుర్రు బౌద్ధ ఆరామం వద్ద జరిగే బుద్ధ పౌర్ణమి వేడుకల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాశి వెంకట రమణ, ట్రెజరర్ సఖిలే పథ్వీరాజ్, జాయింట్ సెక్రటరీ శరత్, ఉపాధ్యక్షులు తరపట్ల వెంకటేశ్వరరావు, మట్టా వెంకటరమణ, కల్చరల్ సెక్రటరీ గిడ్ల వీరప్రసాద్, ఎం.ఆశీర్వాదం, కాశి సత్యనారాయణమూర్తి, నందికి ధనరాజు, గిడ్ల మల్లేశ్వర రావు, జి.రమేష్, పెట్టా శ్రీనివాస్, జల్లి బాలకృష్ణ, తిరుకోటి సురేష్ కుమార్, మట్టా శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గిడుగు రుద్రరాజు, శోభనాద్రీశ్వరరావు, అరుణ్ తదితరులు

మోడీకి బాబు, పవన్ దాసోహం... తొత్తుగా జగన్

భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

ప్రధాని మోడీకి టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ దాసోహమయ్యారని, సిఎం జగన్మోహన్‌రెడ్డి తొత్తుగా మారాడని భారత రాజ్యాంగ పరిరక్షణ వేదిక కన్వీనర్, మాజీ ఎంపీ వడ్డే శోభనాద్రీశ్వరరావు అన్నారు. శనివారం నగరంలోని కాంగ్రెస్ పార్టీ ఎంపీ ఎన్నికల కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ సారథ్యంలోని ఇండియా కూటమిని గెలిపించాలని, తద్వారా రాజ్యాంగ పరిరక్షణకు, ప్రజాస్వామ్య రక్షణకు ప్రజలు నడుం కట్టాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని మోదీ సర్కార్ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తోందని, ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తోందన్నారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం కూడా నియంతృత్వ ధోరణిలో నడుస్తోందని ఆయన ఆరోపించారు. నీతిఆయోగ్ ప్రతిపాదనల మేరకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను హడావుడిగా జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ప్రారంభించారన్నారు. దేశంలో ఎక్కడా ప్రారంభించలేకపోయినా ఇక్కడ మాత్రం సర్వేలు చేసి స్వామి భక్తిని చాటుకున్నారన్నారు. మరోపక్క చంద్రబాబు ఈ యాక్ట్‌ను రద్దు చేస్తామంటూ హామీలు గుప్పిస్తున్నారని, ఈ చట్టాన్ని ప్రవేశపెట్టిన కేంద్రంలో మోడీ సర్కారును మాత్రం పల్లెత్తు మాట కూడా ఎందుకు అనట్లేదని ప్రశ్నించారు. గడిచిన పదేళ్ల మోదీ పాలనలో దేశ సంపద అంబానీ, అదానీ వంటి కార్పొరేట్లకు దోచిపెట్టారన్నారు. ఇలాంటి మతతత్వ బిజెపితో టిడిపి, జనసేన, వైసిపిలు అంటకాగుతున్నాయన్నారు. దేశంలో రైతుల ఉద్యమం, మణిపూర్ అల్లర్లు, వంటి ఘటనలు సంభవించినపుడు కూడా చంద్రబాబు, పవన్, జగన్‌లు నోరు మెదపక పోవడం శోచనీయమన్నారు. ప్రశ్నించిన వారిని జైలుపాలు చేస్తున్నారని, ఎదురు తిరుగుతున్న వారిపై ఈడీ దాడులు చేయిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం దేశంలో అప్రకటిత ఎమెర్జెన్సీ నడుస్తోందన్నారు. పోర్టులు, నౌకాశ్రయాలు కారుచౌకగా అంబానీ, ఆదానీలకు కట్టబెట్టేస్తున్నారని ఆయన విమర్శించారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి రూ.22.62 లక్షల కోట్లు పన్నుల రూపంలో వెళుతుంటే, రూ.6.80 లక్షల కోట్లను మాత్రమే నిధులుగా కేంద్రం తిరిగి ఇస్తోందన్నారు. ఉత్తర ప్రదేశ్ నుంచి రూ.3.60 లక్షల కోట్లు పన్నులు రూపంలో వెళుతుంటే, దాని రెట్టింపు రూ.6.90 లక్షల కోట్లను తిరిగి కేంద్రం గ్రాంటుగా ఇసుందన్నారు. ఈ వ్యత్యాసం ఎందుకని ఆయన నిలదీశారు. కాంగ్రెస్ వారే ప్రజాస్వామ్య స్ఫూర్తికి అనుగుణంగా నడుచుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి పార్లమెంట్ అభ్యర్థి గిడుగు రుద్రరాజు, కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కెఎల్.రావు తనయుడు విజయ్ రావు, ఇవివిఎస్.వర్మ, శ్రీనివాస్ పాండా, సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, కాంగ్రెస్ అభ్యర్థులు బోడా వెంకట్(రాజమండ్రి సిటీ) బాలేపల్లి మురళి(రాజమండ్రి రూరల్), ఎం.శ్రీనివాసరావు(రాజానగరం), డాక్టర్ వై.శ్రీనివాసరావు (అనపర్తి), అరిగెల అరుణకుమారి(కొవ్వూరు), మార్టిన్ లూథర్(గోపాలపురం), ఆప్ నాయకులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో సమస్యలు పరిష్కరమే లక్ష్యం

స్వతంత్ర అభ్యర్థి పరమట శ్యామ్ కుమార్

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

అమలాపురం నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరించి, అభివృద్ధి బాటలో నడపడమే తన ధ్యేయమని స్వతంత్ర అభ్యర్థి పరమట శ్యామ్ కుమార్ అన్నారు. శనివారం అమలాపురం మండలం పాలగుమ్మి, నడిపూడి, ఈదరపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటా పర్యటించి తనకు ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. విజిల్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అడుగడుగునా మహిళల హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ క్రమంలోనే ఉపాధి హామీ కూలీలను కలిసి విజల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. శ్యామ్‌కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న సమస్యల పరిష్కరమే తమ లక్ష్యమని, ప్రజలు కష్టం తెలిసిన వాడిగా తనకు ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. తాను ఎంఎల్ఎగా గెలిపిస్తే నియోజకవర్గంలో ఉన్న మంచినీటి సమస్య, డ్రెయినేజీ సమస్యలు రోడ్డు నిర్మాణ సమస్యలు వంతెన సమస్యలు రైతు సమస్యలు కార్మికలు సమస్యలు కోసం పనిచేస్తానన్నారు. అవినీతికి తావు లేకుండా పాలన అందిస్తానన్నారు. పార్టీలకు, కులమతాలకు అతీతంగా ప్రజలు ఆదరిస్తున్న ప్రతి ఒక్కరికి శ్యామ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యళ్ల జగ్గారావు, ఇంటుపల్లి నాగబాబు, నాగపు రాంబాబు,జాంగా బుజ్జి, గుత్తుల కష్ణ, తొత్తరముడి నాగేశ్వరరావు, యాళ్ల భద్రరావు, నందుల సత్య నాయడు, బడుగు చందు, పరమట భీమమహేష్, జిత్తుక సచిన్, పులుసుగంటి నాని, నక్కా బాలనాగసురేష్, యళ్ల సత్యనారాయణ అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

ఓట్లు అభ్యర్థిస్తున్న శ్యామ్‌కుమార్

సమస్యల ప్రస్తావన ఏదీ?

- పోటాపోటీగా అభ్యర్థుల ప్రచారం
- సమస్యలను పట్టించుకోని ప్రధాన పార్టీలు
- పథకాలపైనే కూటమి, వైసిపి అభ్యర్థుల ఫోకస్

సార్వత్రిక ఎన్నికల పోలింగ్ మరికొద్ది రోజుల్లో జరగబోతోంది. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలో ప్రచారం పోటాపోటీగా సాగుతోంది. ప్రధాన పార్టీలు వారివారి మేనెఫెస్టోలో పొందుపర్చిన పథకాలను వల్లెవేస్తున్నాయి తప్ప స్థానికంగా దీర్ఘకాలంగా ప్రజలను వేధిస్తున్న ప్రధాన సమస్యలను పట్టించుకున్న దాఖలాలు లేవు. నాయకుల తీరుపై ప్రజల్లో పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వీరు అసలు సమస్యలను పరిష్కరిస్తారా? లేదా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ప్రజాశక్తి - పిఠాపురం

పిఠాపురం నియోజకవర్గంలో పిఠాపురం, గొల్లప్రోలు, యు.కొత్తపల్లి మండలాలు ఉన్నాయి. 55 రెవెన్యూ గ్రామాలు, 52 గ్రామ పంచాయతీలు, ఒక మున్సిపాలిటీ, ఒక నగర పంచాయతీ ఉన్నాయి. మొత్తంగా 3,17,904 మంది జనాభా ఉన్నారు. పురుషులు1,59,652 మహిళలు 1,58,251 మంది ఉన్నారు. ఈ నియోజకవర్గం నుంచి జనసేన అధినేత పవన్‌కళ్యాణ్, వైసిపి నుంచి కాకినాడ ఎంపీ వంగా గీత, కాంగ్రెస్ నుంచి మదేపల్లి సత్యానందరావు బరి ఉన్నారు. పవన్‌కళ్యాణ్ పోటీ చేస్తుండటంతో రాష్ట్ర వ్యాప్తంగా అందరి దృష్టి ఈ నియోజకవర్గంపై పడింది. ఆయన్ని ఎలాగైనా ఓడించాలనే ఆశయంతో వైసిపి నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రచారాలను ముమ్మరం చేశారు. జనసేన సూపర్‌సిక్స్ పథకాలతో, వైసిపి ఇప్పటికే చేపట్టిన పథకాలను నమ్ముకుని ప్రచారం చేస్తున్నారు. వాటినే ప్రజల వద్దకు తీసుకెళ్తున్నారు. వీరి ప్రచారంలో ప్రధాన సమస్యలు ఎక్కడా ప్రస్తావనకు రావట్లేదు. జనసేన అధినేత పోటీ చేయనుండటంతో ఇక్కడ సమస్యలను పరిష్కరిస్తారని, కనీసం ప్రచారంలోనైనా ప్రస్తావన తెస్తారని ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు. కాని అలాంటి ప్రస్తావలను లేకపోవడంతో ప్రజలు ఆలోచనలో పడ్డారు. వైసిపి అభ్యర్థిదీ ఇదే తీరులో ఉండటంపై ప్రజల్లో చర్చ జరుగుతోంది.

ఒక్కో మండలానికి ఒక్కొక్క ప్రధాన సమస్యతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రైతులు, చేనేత కార్మికులు, మత్స్యకారులు, ముంపు బారిన పడుతున్న ప్రజలు, సముద్రపు కోతలతో నిత్యం సమస్యలతోనే జీవనం సాగిస్తున్నారు.ఎన్నికల ప్రచారం కోసం వచ్చే నాయకులు పైపై హంగామా చేస్తారా లేక సమస్యల పరిష్కార మార్గాలు చూపుతారా అని ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు.

• ఏలేరు ఆధునికీకరణ ఉత్తమాటే

ఏలేరు రిజర్వాయర్‌ను మెట్ట ప్రాంతంలోని 5 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో సాగునీటి కోసం 1991లో ప్రారంభించారు. అయితే కాలువల ఆధునికీకరణ జరక్కపోవడంతో నేటికి పిఠాపురం మండలంలోని పలు గ్రామాల్లో శివారు భూములకు సాగునీరు అందట్లేదు. ఏటా నీటిఎద్దడితో రైతులు అవస్థలు పాలవుతున్నారు. పదేళ్ల కాలంలో టిడిపి, వైసిపిలు దీనిపై హామీలు ఇవ్వడం తప్ప పనులను నిర్వహించలేదు. టిడిపి ప్రభుత్వ హయాంలో ఏలేరు ఫేజ్-1 కింద ఆధునికీకరణ పనులను ప్రారంభించి మధ్యలోనే నిలిపేశారు. అనంతరం వైసిపి అధికారంలోకి వచ్చింది. ఫేజ్-2 పనులకు నిధులు కేటాయించకుండా రద్దు చేయడంతో రైతులను సాగు నీటి సమస్య వెంటాడుతూనే ఉంది. ఫలితంగా అతివృష్టి, అనావృష్టి పరిస్థితుల్లో రైతులు పంటలను కోల్పోయి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. పిఠాపురం బ్రాంచ్ కెనాల్(పిబిసి) ఆయకట్టు స్థిరీకరణ. గోదావరి జలాలను పిబిసి ఆయకట్టుకి తరలించే పిబిసి కెనాల్ పరిస్థితి కూడా అదే రీతిగా ఉంది. ఆయకట్టు స్థిరీకరణ ప్రకటించినా ఫలితం భిన్నంగా ఉంది. ప్రతి ఏటా రబీ సాగులో రైతులకు సమస్యలు తప్పడం లేదు.

• ఖాళీగా సెజ్

కాకినాడ సెజ్ పేరుతో చంద్రబాబు హయాంలో కెఎస్ఇజెడ్ పేరుతో కెవి.రావు అనే వ్యక్తికి 10వేల ఎకరాలను కేటాయించారు. యు.కొత్తపల్లి, తుని, తొండంగి మండలాల్లో భూసేకరణ చేశారు. రైతులు అంగీకరించకపోయినప్పటికీ ఎకరాకి రూ.1.5లక్షలు మాత్రమే నష్టపరిహారం ఇచ్చి భూములు లాక్కున్నారు. అనేక ఆందోళనల అనంతరం ఎకరాకు రూ.5లక్షలు ఇచ్చారు. ఇప్పటికీ ఈ భూములు ఖాళీగానే దర్శనమిస్తున్నాయి. భారీ పరిశ్రమలు వస్తాయని, పోర్ట్ నిర్మిస్తామని చెప్పిన మాటలు ఆచరణ రూపం దాల్చలేదు. చైనాకి చెందిన బొమ్మల పరిశ్రమ వచ్చినా ప్రస్తుతం మూతబడింది. ఈ సెజ్ కారణంగా 16 వేల మంది రైతులు, లక్ష మంది కూలీలు ఉపాధికి దూరమయ్యారు. అనంతర కాలంలో ఈ భూములు కెవి.రావు నుంచి జిఎంఆర్‌కు అనంతరం ఆరబిందో చేతికి చిక్కాయి. తరువాత తాను అధికారంలోకి వస్తే భూమలన్నీ రైతులకు అప్పగిస్తామని చంద్రబాబు సైతం సెజ్ భముల్లో ఏరువాక నిర్వహించారు. కాని కార్యరూపం దాల్చలేదు. వైసిపి అధికారంలోకి వస్తే భూములు తిరిగి ఇచ్చేస్తామని జగన్ ప్రకటించారు. అయితే వీటిలో 2వేల ఎకరాలను మాత్రమే తిరిగి ఇచ్చారు. మిగిలిన భూముల కోసం నేటికీ ఎలాంటి ప్రస్తావనలేదు. దీంతో సెజ్ రైతులకు నేటికీ న్యాయం జరగలేదు.

• గొల్లప్రోలుకు ముంపు బెడద

గొల్లప్రోలు ప్రస్తుతం నగర పంచాయతీగా మారింది. హోదా మారినా సమస్యలు మాత్రం తీరలేదు. ముఖ్యంగా గొల్లప్రోలులో ఇబిసి కాలనీ, సూరంపాలెం కాలనీ వరద ముంపుతో సతమతవుతున్నాయి. ప్రతి ఏటా చిన్నపాటి వర్షానికే ముంపు బారిన పడుతోంది. సుద్ధగడ్డ కాలువ పొంగడంతో రాకపోకలకు సైతం ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ కాలువకు గతంలో పడిన గండ్లకు నేటికీ పూర్తిస్థాయిలో మరమ్మతులు నిర్వహించలేదు. ఆధునికీకరణ పనులు ఒక్కసారి కూడా జరుగలేదు.

• ఒక్క పరిశ్రమ కూడా లేదు...

పిఠాపురం నియోజకవర్గంలో ఒక్క భారీ పరిశ్రమ కాదు కదా.. మధ్యతరహా పరిశ్రమ కూడా లేదు. ఉన్న కిర్లంపూడి షుగర్స్ కూడా చాల ఏళ్ల క్రితం మూతపడింది. కార్మికులకు చట్ట ప్రకారం అందాల్సిన బెనిఫిట్స్ కోసం ఇంకా పోరాడుతూనే ఉన్నారు. భారీ పరిశ్రమలు తెస్తామని చెప్పి భూములు సేకరించినా చిన్నస్థాయి పరిశ్రమ కూడా రాకపోవడంతో ఇక్కడ యువత ఉపాధికి దూరమయ్యారు.

• కోతను ఆపేవారేరీ..?

యు.కొత్తపల్లి మండలం ఉప్పాడలో సముద్రపు కోత ఏటా పెరుగుతోంది. మత్స్యకార గ్రామాలు సముద్రంలో కలిసిపోతున్నాయి. సముద్ర కోత నుంచి రక్షణ చర్యలు చేపట్టడంతో టిడిపి, వైసిపి ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి. ఉప్పాడ తీరం నిత్యం సముద్ర కోతకు గురవుతోంది. తీరాన్ని కాపాడడానికి జియోట్యూబ్ నిర్మాణం గతంలో జరిగినా అనంతరం వచ్చిన తుపానులకు ఛిద్రమైంది. అప్పటి నుంచి కోత మరీ ఎక్కువైంది. తుపాను సమయంలో బీచ్ రోడ్డుపైకి సైతం సముద్రపు కెరటాలతో పాటూ పెద్దపెద్ద రాళ్లు వచ్చి చేరుతున్నాయి. ఈ సమయంలో ఈ రోడ్డుపై రెండు మూడు రోజులు రాకపోకలను సైతం నిలిపేయాల్సిన పరిస్థితి..

• చేనేతకు అందని సాయం

నియోజకవర్గంలో చేనేత కార్మికులు పెద్ద సంఖ్యలో ఉన్నారు. ఉప్పాడ కొత్తపల్లి, తాటిపర్తి, చేబ్రోలు సహా అనేక గ్రామాల్లో చేనేత వృత్తిదారులున్నారు. కాని వారికి పూర్తిస్థాయిలో ఉపాధి ఉండట్లేదు. జాంథానీ చీరలకు ప్రసిద్ధి చెందిన ఉప్పాడ బ్రాండ్‌ని కొందరు మార్కెట్ చేసుకుంటున్నప్పటికీ మెజార్టీ చేనేత కార్మికులు మాత్రం సమస్యలతో కొట్టుమిట్టాడుతూనే ఉన్నారు. వారికి తగిన మార్కెట్ అవసరం. జంథానీ బ్రాండ్‌ని జాతీయ స్థాయికి తీసుకెళ్లాలి. పట్టు రైతులు కూడా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు.పెట్టుబడి కూడా రాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వాలు పట్టు రైతుల కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

• మత్స్యకారులకు అందని పరిహారం

నియెజకవర్గంలోని కొత్తపల్లి మండలంలో మత్స్యకారులు పెద్ద సంఖ్యలో ఉన్నారు. ప్రతీఏటా రెండు నెలలు వేట నిషేధం పాటిస్తున్నారు. కాని వేట నిషేధ సమయంలో దక్కాల్సిన పరిహారం అందడం లేదు. నష్టపరిహారం ప్రకటిస్తున్నా సహాయం విషయంలో జాప్యం చేస్తోంది. వేట లేకపోవడంతో రెండు నెల పాటు మత్స్యకారులు నానా ఇబ్బందులు పడుతున్నారు.

వైసిపితో రాష్ట్ర సర్వనాశనం : పంతం నానాజీ

ప్రజాశక్తి -కరప, కాకినాడ రూరల్

ఐదేళ్ల కాలంలో వైసిపి రాష్ట్రానిన సర్వనాశనం చేసిందని జనసేన అభ్యర్థి పంతం వెంకటేశ్వరరావు(నానాజీ) అన్నారు. శనివారం కాకినాడ రూరల్ మండలం కొత్తూరు, రమణయ్యపేటల్లో ఆయన రోడ్ షో నిర్వహించారు. కార్యకర్తలు, నాయకులు గజమాలతో ఆయన్ని సత్కరించారు. ఈ సందర్భంగా నానాజీ మాట్లాడారు. వైసిపి తరుపున గత ఎన్నికల్లో గెలిచిన కన్నబాబు ఐదేళ్లలో కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేకపోయారన్నారు. అభివృద్ధిని గాలికి వదిలేసి పూర్తిగా అక్రమాలకు అన్యాయాలకు పాల్పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ఆశాజనకంగా ఉందని, ప్రజలంతా పోలింగ్ కోసం ఎదురు చూస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అభివృద్ధి, సంక్షేమంతో కాకినాడ రూరల్ నియోజకవర్గాన్ని ప్రగతి పదం వైపు నడిపిస్తానన్నారు. కూటమి ప్రభుత్వాన్ని కోరుకునే ప్రతి ఒక్కరూ గాజు గ్లాస్‌కు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాస్‌బాబా, రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి, నులుకుర్తి వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసేన అభ్యర్థి నానాజీకి హారతులు పడుతున్న మహిళలు

జనసేనలో పలువురి చేరిక

పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు నచ్చి పలువురు జనసేనలో చేరుతున్నారని ఆ పార్టీ కాకినాడ రూరల్ ఎంఎల్ఎ అభ్యర్థి పంతం నానాజీ అన్నారు. గొర్రిపూడికి చెందిన జనసేన నాయకుడు అన్నవరం ఆధ్వర్యంలో ఎంపిటిసి మాజీ సభ్యులు కటకం వీరేశ్వరరావు, వార్డు సభ్యుడు శివకోటి శ్రీనుబాబుతో పాటు 15 మంది వైసిపి కార్యకర్తలు జనసేన పార్టీలోకి చేరారు. రమణయ్యపేట ఎఫ్‌సిఐ కాలనీకి చెందిన వైసిపి నాయకులు అశ్వద్, దుర్గ, అరుణలతో పాటు పది మంది జనసేన తీర్థం పుచ్చుకున్నారు. వీరికి పంతం నానాజీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

పెద్దాపురంలో ఎంఎల్ఎ చినరాజప్ప ప్రచారం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం పట్టణ పరిధిలోని మెయిన్ రోడ్ ,సారా వారి వీధి, కాకర్ల వారి వీధి ప్రాంతాల్లో శనివారం రాత్రి ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందాలంటే కూటమిని గెలిపించాలన్నారు. పెద్దాపురం నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబురాజు, టిడిపి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రంధి సత్యనారాయణ, తూతిక రాజు, మాజీ వైస్ చైర్మన్ కొరుపూరిరాజు, బొడ్డు ఉదయ్ కుమార్,టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

ఉపాది కూలీలను ఓట్లు అభ్యర్థిస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, వామపక్షాల నాయకులు

'ఉపాధి'ని రక్షించుకోవాలంటే బిజెపిని ఓడించాలి

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవాలంటే బిజెపిని ఓడించాలని సిపిఎం, సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం బండారులంక, నడిపూడి, ఇందుపల్లి గ్రామాల్లో ఉపాధి పనులు జరుగుతున్న ప్రాంతాల్లో వారు పర్యటించారు. ఇండియా బ్లాక్ తరుపున పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎంపీ, ఎంఎల్ఎ అభ్యర్థులు జంగా గౌతమ్, అయితాబత్తుల సుభాషిణిలను హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపంచాలని కోరారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కె.సత్తిబాబు, సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తుందన్నారు. ఉపాధి హామీ చట్టం అమలుకు రూ.2.5 లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు కృషి చేస్తామని, కూలి రూ.400 పెంచుతామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందన్నారు. బిజెపికి రాష్ట్రంలో వైసిపి, టిడిపి, జనసే పార్టీలు మద్దతు ఇస్తున్నాయన్నారు .రాష్ట్ర ప్రజల సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. కావున బిజెపి, టిడిపి, జనసేన, వైసిపిలను ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమలాపురం కాంగ్రె పార్టీ అసెంబ్లీ అభ్యర్థి అయితాబత్తుల సుభాషిణి, సిపిఎం నాయకులు కె.గోపాలన్, వి.దొరబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అయితాబత్తుల కుమార్‌సింగ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సునీల్

జగన్ పాలనలో అందరికీ సంక్షేమ పథకాలు

వైసిపి పార్లమెంటు అభ్యర్థి చలమలశెట్టి సునీల్

ప్రజాశక్తి-కాకినాడ

జగన్ పాలనలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని కాకినాడ పార్లమెంటు వైసిపి అభ్యర్థి చలమలశెట్టి సునీల్ అన్నారు. శనివారం జగ్గంపేట నియోజకవర్గం వీరవరంలో ఎంఎల్ఎ అభ్యర్థి తోట నరసింహం, పెద్దాపురం ఎంఎల్ఎ అభ్యర్థి దవులురి దొరబాబుతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా డిబిటి ద్వారా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత వైసిపిదే అన్నారు. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ, అమ్మ ఒడి, వైఎస్ఆర్ చేయూత, పెన్షన్ పెంపు, ఫీజు రియింబర్స్‌మెంట్, యువతకు ఉపాధి, వైఎస్ఆర్ ఆసరా, మైనారిటీ, బిసి సంక్షేమం, వృత్తిదారులకు ఆర్థిక సాయం, చేనేత కార్మికులకు సంక్షేమం వంటి కార్యక్రమాలు అమలు అవుతున్నాయన్నారు. ఇవన్నీ పేదలకు అందాలంటే వైసిపికి మళ్లీ పట్టం కట్టాలన్నారు. మహిళలకు రక్షణ కవచంగా దిశ చట్టాన్ని చేశారన్నారు.మహిళల భద్రత, సంక్షేమం కోసం సిఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాల సారథి కావాలో, అమలు కాని హామీలను ఇస్తూ ప్రజలను మోసగిస్తున్న కూటమి ప్రభుత్వం కావాలో ప్రజలే తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అందరి ఇళ్లల్లో మంచి జరగడం కోసం జగన్ కృషి చేస్తుంటే, ప్రజలను మోసగించి ఓట్లను దండుకునే పనిలో చంద్రబాబు ఉన్నారని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆయన కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలను ఓట్లు అభ్యర్థిస్తున్న సునీల్